నేటి దినపత్రిక
# సూర్య
గురువారం
21 డిసెంబరు
2023
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల



# ఓటర్ జాబితా ప్రచురించడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

## - పోలా భాస్కర్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో ఓటర్ల జాబితా ప్రచురించడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఓటర్ల జాబితా పరిశీలకులు పొలా భాస్కర్ కోరారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఓటర్ల జాబితా ప్రచురిం చడానికి తీసుకోవలసిన చర్యల పై రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికా రులతో ఓటర్ల జాబితా పరిశీలకులు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పరిశీల కులు మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల నమోదు, తొలగింపులు, మార్పుల కోసం అన్ని రకాలదర ఖాస్తులు 1లక్ష82వేల816 వచ్చాయన్నారు. ఇం కను 11వేల124 దరఖాస్తులు పెండిం గులో ఉన్నాయన్నారు. జిల్లాలో ఫారం 6లు 2వేల 148 దరఖాస్తులు, ఫారం7లు 7వేల980 దరఖాస్తులు, ఫారం 8లు996 దరఖాస్తులు పెండిం గులో ఉన్నాయన్నారు. జిల్లాలో పెండిం గ్ ఉన్న దరఖాస్తులు ఈనెల 25 తేదీ లోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు.జిల్లాలో జనవరి 5 నాటికి ఓటర్ల జాబితా ప్రచురిం చడానికి చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయిం ట్ కలెక్టర్ సి.హ్.శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకట రమణ, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆర్.వి.నరసింహారావు, కె.కోటేశ్వరరావు, కె.వి.రామకృష్ణ, డి.రవి, ఎస్.కె.మహమ్మద్ గౌస్,కె.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అంగనవాడి సమస్యలు పరిష్కరించాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: అంగన్వాడీల న్యాయమైన కోరికలు చెల్లించడంలో ప్రభుత్వం పునరాలోచించాలని సిఐటియు భట్టిపోలు మండల కార్యదర్శి జి సుధాకర్ డిమాండ్ చేశారు.అంగన్వాడీల సమ్మెలో భాగంగా 9వ రోజైన బుధవారం భట్టిప్రోలు తహసీల్దారు కార్యాలయం వద్ద వంటా,వార్పుకార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీలకు జీవో ప్రకారం వేతనం ఇవ్వాలని,సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, అంగన్వాడీల న్యాయమైన కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ల యూనియన్ మండల అధ్యక్షురాలు పి.రమాదేవి చేనేత కార్మిక సంఘం నాయకులు ఎం.సత్యనారాయణ కౌలు రైతు సంఘం నాయకులు జి. నాగరాజు,మండల పరిధిలోని అంగన్వాడీలు పాల్గొన్నారు.

## బాపట్లలో 410 వ రోజు అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 410వ రోజు యాజలి గ్రామానికి చెందిన పల్లప్రోలు శంకరరావు ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు ఆంజనేయులు,మోహన్ ల సహకారంతో దాదాపు 330 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

## క్లాప్ మిత్రలకు అవగాహన సదస్సు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్లాప్ మిత్రలకు అనేక వెసులబాటు కల్పిస్తున్నాయని ఎంపీపీ దావూరి వెంకటలలిత మల్లేశ్వరరావుఅన్నారు.ఐటీసీ బంగారు భవిష్యత్తు-సెర్ప్ వారి ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో బుధవారం గ్రామ పంచాయతీల నందు పారిశుధ్య పనులు నిర్వహించే క్లాప్ మిత్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ డి.వి.లలిత కుమారి మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆరోగ్య సంరక్షణ పథకాలు మరియు ఇతర బీమా సౌకర్యాలను వినియోగించుకోవాలని అన్నారు. పారిశుధ్య కార్మికుల సేవలను కొనియాడారు.జెడ్పిటిసి టి.ఉదయ భాస్కరి మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణతో పాటు ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉన్న ముద్ర యోజన వంటి పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. ఎంపీడీవో జి.చంద్రశేఖర రావు మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసే ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేయించుకోవాలని అన్నారు.ఐటిసి ప్రతినిధులు నారా యణ మరియు బుజ్జిలు క్లాప్ మిత్రాలకు వివిధ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈవోపీఆర్డి టి.ఊహ రాణి,ఐటీసీ ప్రతినిధులు, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు 5 శాతం రాజకీయ రిజర్వేషన్ ఇవ్వాలి: గోగణ ఆదిశేషు



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక ఎన్నికలు 2024లో జరగనున్న ఎలక్షన్స్ లో దివ్యాంగుల 2016 హక్కుల చట్టం ప్రకారం దివ్యాంగులకు ఐదు శాతం రాజకీయ రిజర్వేషన్. ప్రస్తుత అధికార పార్టీ, ప్రతిపక్షాల పార్టీ అందరూ కూడా ప్రకటన చేయాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా దివ్యాంగుల రాజకీయ రిజర్వేషన్లు తీసుకువెళ్తామని పార్లమెంట్ నుంచి పంచాయతీ వార్డు నెంబర్ వరకు దివ్యాంగులకు ఐదు శాతం రాజకీయ రిజర్వేషన్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని రాజకీయ పార్టీలకు డిమాండ్ చేశారు గోగన ఆదిశేషు. దివ్యాంగుల సంఘాల నాయకులు, దివ్యాంగుల అన్నదమ్ములు, అక్క చెల్లెలు,పెద్ద వారందరూ కూడా కలిసి ఐకమత్యంగా ఉండి ఈ ఒక్క ఐదు శాతం రిజర్వేషన్ పూర్తిస్థాయిలో అమలు చేసుకోవాలని రాజకీయ పార్టీల పైన ఒత్తిడి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంది వెంకటరెడ్డి, గంటా నాగమల్లేశ్వరరావు, దేవిరెడ్డి శ్రీనివాసరావు , సుంకర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన బిజెపి ప్రభుత్వం యార్లగడ్డ గోపి



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: భారత పార్లమెంటు భద్రత వైఫల్యం పై చర్చ చేపట్టాలని కోరితే 141 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయడం బీజేపీ ప్రభుత్వం చేస్తున్న నియంత పాలనకు నిదర్శ నమని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి అన్నారు.బుధవారం వేమూరులో విలేక రులతో ఆయన మాట్లాడుతూ తక్షణమే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంట్ భద్రత వైఫల్యాలకు నైతిక బాధ్యత వహించి మంత్రి పదవి కి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.గతంలో ఎన్నడు ప్రతిపక్ష పార్టీలను పార్లమెంట్ నుంచి బయటకు పంపలేదని,దేశ భద్రతపై బిజెపి ప్రభుత్వానికి శ్రద్ధ లేదన్నారు తక్షణంపార్లమెంట్లో జరిగిన భద్రతా వైఫల్యాలపై కారణాలను దేశ ప్రజలకు వివరించి, పార్లమెం ట్ పై జరిగిన దాడికి నైతిక బాధ్యత వహిస్తూ అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.పార్లమెంట్లో ప్రతి పక్షం లేకుండా చేసి ప్రభుత్వం బిల్లులు ప్రవేశపెట్టి,వాటిపై చర్చ జరుపకుండా ఆమోదిం పచేయడం ప్రజా స్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. పార్లమెంట్ లో141మంది సభ్యులను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 22వ తేదీ ఇండియా కూటమి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నందున జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ బీసీ శ్రేణు లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మిత్రపక్షాలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## వితంతు మహిళలు స్వయంకృషితో ఎదగాలి: కాపు సేవా సంఘం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణ మండపం నందు బాపట్ల కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనకబడిన ఒంటరి వితంతు కాపు మహిళలకు కొంతమేర ఆర్థికంగా చేయూతనివ్వడం కోసం 14 మందికి మహిళలకు సుమారు 1,00,000 విలువచేసే లక్ష్మి గ్రైండర్లు మరియు ఉష కుట్టు మిషన్లు ను అందించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు పర్వత రెడ్డి భాస్కర్ రావు కాపు లు ఆర్థికంగా పురోగతి చెందడం కోసం అనేక రకాలుగా పిల్లలు చదువులకు స్కాలర్షిప్ నుండి ఈ విధంగా పేద మహిళలకు ఆర్థిక అభివృద్ధి చెందడం కోసం కుట్టు మిషన్లు, గ్రైండర్లు ఇవ్వటం జరుగుతుందని ఇవి పొందిన మహిళలు వీటిని ఆర్థిక పురోగతి కోసం వినియోగించుకొని ముందుకు సాగాలని ఇంకా ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు అనేకం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్లు, గ్రైండర్లు పొందిన మహిళలు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాస రావు, ఇనుప గోళ్ళ రంగారావు, మారిశెట్టి రాఘవరావు, తోట రామాంజనేయులు, తులసి సాయి దాసు, ఇమ్మడిశెట్టి లక్ష్మణరావు, గోపాలం వెంకటేశ్వర్లు, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, భీమా కోటేశ్వరరావు, లక్కాకుల వెంకటరావు, తోట బాబి, గణపవరం రవి పాల్గొన్నారు.

## వేలాది యకరాల పంట నీటిపాలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరి పొలంలో నీరు నిలబడి ఓదెలు నీట మునిగి ఇప్పటివరకు నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో ఓదెల వరి ధాన్యం మొలకెత్తింది. ఐలవరం గ్రామానికి చెందిన శేషగిరి మాగాణి భూమిలో వరి పంట దెబ్బతినిపోవడంతో నీటిలో ఉన్న ఓదెలను దమ్ము చక్రాల ట్రాక్టర్ తో తొక్కించి వేశారు.దీని కారణంగా ఈ ఏడాది వేలాది రూపాయలు నష్టపోయామని రైతులు వాపోయారు.అదేవిధంగా మండల పరిధిలో పలు ప్రాంతాలలో రైతులకు ఇదే పరిస్థితి నెలకొంది. మురుగు కాలువల పరిస్థితి దయనీయంగా ఉండటంతో రైతుల పరిస్థితి ఈ విధంగా ఉందని పలువు రైతులు తెలిపారు.

## సీఎం బటన్ నొక్కలేదని కౌలు రైతు పంటను దమ్ము చేసిన విషాద ఘటన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో మిగ్‌జాం తుఫాన్ దాటికి దెబ్బతిన్న వరి పంటను కోతకోయకుండానే ట్రాక్టర్ తో దమ్ము చేస్తున్న విషాద సంఘటన. మల్లంపాటి సుబ్బారావు దుప్పలపూడి శివ పది ఎకరాలు కౌలుకు తీసుకొని సుమారు ఎకరానికి 40000 రూపాయలు పెట్టుబ డి పెట్టి ఇటీవల సంభవించిన తుఫాను వలన పైరు పడిపోయి నీరు బయటకు వెళ్లలేక సుమారు 15 నుంచి 20 రోజులు పాటు వరి పైరు మీద నీళ్లు ఉండటం వల్ల కుళ్ళిపోయి ఖర్చులు కూడా రావని దమ్ము చేయడం జరుగుతుంది. డ్రైనేజీ కాలువలు సరిగా లేకపోవడం వల్ల నీరు పోయే పరిస్థితి లేకపోవడం వల్ల ఈ దుస్థితి జరిగిందని రైతులు వాపోయారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు ప్రస్తుతం వరి కోత, 10 నుంచి 12,000 అడుగుతున్నారు. కూలీ లు కోత కోసి కుప్ప వేయాలంటే సుమా రుగా పాతిక వేల రూపాయలు దాటు తుంది. కావున ఈ ఖర్చులు భరించలేక పంటను తొక్కించి వేస్తున్నారు.

## తెలుగుదేశం పార్టీ కమిటీలలో పలువురికి చోటు




రేపల్లె, మేజర్‌న్యూస్:రేపల్లె నియోజ కవర్గం తెలుగుదేశం పార్టీ యస్సీ సెల్ కార్యదర్శి గా రేపల్లె మండలం కారుమూ రుకు చెందిన పలగాని కిషోర్ బాబు, రేపల్లె పట్టణ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి గా రేపల్లె పట్టణ 21 వ వార్డు కు చెందిన షేక్ ఆమీర్ లను స్థానిక శాసన సభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు నియమించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకాన్ని ఉంచి ఈ పదవులకు ఎంపిక చేసిన ఎమ్మెల్యే అనగానికి ధన్యవాదాలు తెలియజేశారు. రేపల్లె నియోజకవర్గంలో రానున్న ఎన్నికలలో అనగాని ని అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబు నాయుడుకు గిఫ్టుగా అందిస్తామని వారు తెలిపారు.

# పేద విద్యార్థుల ఉజ్వల భవితకు బాటలు

## 'జగనన్న విదేశీ విద్యాదీవెన', 'జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం' పథకాలు పేద కుటుంబాలకు ఆర్థిక వరం

### వీడియో కాన్ఫరెన్స్‌లో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసిన సిఎం జగన్మోహన్‌రెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 'జగనన్న విదేశీ విద్యా దీవెన', 'జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం' పథకాలు పేద కుటుంబాలలోని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. బుధవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 'జగనన్న విదేశీ విద్యా దీవెన', 'జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం' ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాలలో జమ చేస్తున్న సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్‌తో పాటు మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఒంగోలు నగర పాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత హాజరయ్యారు. అనంతరం లబ్ధిదారులకు బ్యాంకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాలో విదేశీ విద్యా దీవెన పథకం





కింద 2022-23 సంతవ్సరాలకు గాను 11 మంది, అందులో ఎస్.సి ఒకరు, బి.సిలు ఇద్దరు, ఈ.బి.సిలు ఎనిమిది మంది ఉన్నారన్నారు. 2023-24 సంవత్సరాలకు గాను బి.సిలు ఇద్దరు ఉన్నారని చెప్పారు. వీరందరికీ రు.1,13,13,512 లను వారి ఖాతాలలో జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. క్యూ.ఎస్. వరల్డ్ యూనివర్శటీ ర్యాంకింగ్స్ ప్రకారం ఇంజినీరింగ్, మెడిసిన్, 'లా, జర్నలిజం, వంటి 21 ఫ్యాకల్టీలలో టాప్ 50 ర్యాంకుల్లో ఉన్న కళాశాలలో ప్రవేశం పొందిన ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీ విద్యార్థులకు రూ.1.25 కోట్ల వరకు, ఇతర విద్యార్థులకు ఒక కోటి రూపాయల వరకు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పథకం క్రింద మన జిల్లాలో 2023-24 సంవత్సరానికి గాను ఐదుగురు విద్యార్థులు అర్హత పొందారన్నారు. ఇందులో ముగ్గురు ఈ.బి.సి. (రెడ్డి), ఒకరు ఈ.బి.సి. (వైశ్య), ఒకరు బి.సి.బి. (పెరిక బలిజ) ఉన్నారన్నారు. సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలలో ఉత్తీర్ణులైన ఐదుగురికి లక్ష రూపాయలు చొప్పున, వీరిలో మెయిన్స్ పరీక్షలలో ఉత్తీర్ణులైన ఇద్దరికి అదనంగా మరో 50 వేల రూపాయలతో కలిపి మొత్తం ఆరు లక్షల రూపాయల ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి. సంక్షేమ అధికారి అంజల, మైనార్టీ సంక్షేమ అధికాం సురేష్ కన్నా, దివ్యాంగుల సంక్షేమ అధికారి అర్చన, మైనార్టీ కార్పొరేషన్ ఈ.డి. ధనలక్ష్మి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## తుపాన్లు, వరదల నష్ట నివారణకు ముందస్తు చర్యలేవి: ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : తుపాన్లు, వరదల నష్ట నివారణకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. పార్లమెంటు సమావేశాలలో మాగుంట రూలు - 377 కింద మాట్లాడారు. ప్రభుత్వ డేటా సమాచారం ప్రకారం ప్రపంచంలో హీనస్థితి వరద ప్రభావితం దేశంగా మనదేశం మిగిలిందన్నారు. ప్రపంచ మరణాల రేటులో ఐదో వంతు మనదేనన్నారు. ఆంధ్రప్రదేశ్ వంటి సముద్ర తీర రాష్ట్రాలలో సంభవించే తుపాన్లు, వాయుగుండాల వలనే తరచు వరదలు సంభవించి నష్టాలు జరుగుచున్నాయని, వాతావరణ మార్పులతోనే ఈ ప్రమాద సంభవాలు పెరుగుదల ఎక్కువగా ఉంటుందని, వీటి సమయాలు, తీవ్రతలను పర్యావరణ, అభివృద్ధి అంతర్జాతీయ సంస్థ అంచనా వేస్తుందని తెలిపారు. ఇలాంటి దృష్టాంతాలలో, ఆకస్మిక వరదల గురించి తగినంత ముందస్తు సమయంలో హెచ్చరికలు చేయుటకు అవసరమైన శాస్త్రీయ పరిశోధనపై దృష్టి పెట్టడానికి సమర్ధవంత హెచ్చరిక సంస్థ అవసరమని, కానీ మన వరద మార్గదర్శ సంస్థ కేవలం 6 నుంచి 24 గంటల సమయ ముందస్తు సమాచారం మాత్రమే ఇస్తుందన్నారు. అలా కాక 48 నుంచి 72 గంటల సమయ ముందస్తు సమాచారం తెలుపుటకు మరింత దృఢమైన వ్యవస్థ అవరసరమని తెలిపారు. బలహీనమైన సిగ్నల్ బలం, విద్యుత్తు అంతరాయం, దెబ్బతిన్న సమాచార నెట్‌వర్కులు సమాచారాన్ని అడ్డుకోవడం వలన అదనపు సవాళ్ళను సముద్ర తీర ప్రాంతాలు ఎదుర్కొంటూన్నాయని తెలిపారు. తుపానులు, వరదల సమయాలలో ముందస్తు హెచ్చరికల వ్యాప్తికి, కచ్చితమైన నవీన సమాచారం అందించుటకు, సమన్వయ తరలింపు ప్రయత్నాలు చేయుటకు సమర్ధవంత ముందస్తు హెచ్చరిక సంస్థలను మెరుగుపరచుటకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారని ఒంగోలు మాగుంట కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి ప్రకటన ద్వారా తెలియజేశారు.

## విద్యుత్ పొదుపు మనందరి బాధ్యత

### ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ దినేష్‌కుమార్





ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యుత్‌ను పొదుపుగా వాడటం మనందరి బాధ్యత అని ప్రకాశం కలెక్టర్ ఏ.ఎస్ దినేష్‌కుమార్ అన్నారు. విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఒంగోలు నగరంలో నిర్వహించిన విద్యుత్ పొదుపు అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఒంగోలులోని సిపిడిసిఎల్ ఎస్.ఈ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ రాజధాని సెంటర్, నెల్లూరు బస్టాండ్ సెంటర్, కలెక్టర్ కార్యాలయం మీదుగా చర్చి సెంటర్ వరకు సాగింది. అనంతరం చర్చి సెంటర్‌లో మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్నవారు విద్యుత్ పొదుపు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ, విద్యుత్ వినియోగంలో సంప్రదాయేతర ఇంధన వినియోగం పెరగాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్ష మేరకు 2075 నాటికి మన దేశం కార్బన్ ఉద్గారరహిత దేశంగా అవతరించాలన్నారు. ఈ లక్ష్య సాధన కోసం మనందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.సి.పి.డి.సి.ఎల్. ఎస్.ఈ. సత్యనారాయణ, ఈ.ఈ.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ధర్నాలతో దద్దరిల్లిన కలెక్టరేట్

### ప్రకాశం భవనం ఎదుట వివిధ రంగాల ఉద్యోగుల ఆందోళనలు







ఒంగోలు, మేజర్‌న్యూస్ : బుధవారం ధర్నాలతో కలెక్టరేట్ దద్దరిల్లింది. జగన్ సర్కార్ తీరుపై వివిధ రంగాల ఉద్యోగులు తిరుగుబాటుకు దిగారు. న్యాయమైన డిమాండ్ల సాధనకై కదం తొక్కారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలని హితవు పలికారు. సమస్యలను పరిష్కరించేంత వరకు ఉద్యమం ఆపే ప్రసక్తే లేదని అంగన్‌వాడీలు తగేసి చెబుతున్నారు. 9వ రోజు సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు ప్రకాశం భవసం సమీపంలో భిక్షాటన చేశారు. జోలి పట్టుకొని భిక్షం అడుగుతూ రోడ్లపై సంచరిస్తూ నిరసన తెలియజేశారు. అదే విధంగా సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు, మెడికల్ రిప్రజెంట్లు, ఆల్ పెన్షనర్స్ ధర్నాలు చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వంపై నినాదాలు కురిపించారు. సర్కార్‌పై తిరుగుబాటు నినాదాలతో ప్రకాశం పరిసర ప్రాంతం హోరెత్తింది.

#### అంగన్‌వాడీలు జోలి పట్టి భిక్షాటన

కలెక్టరేట్ వద్ద అంగన్వాడి వర్కర్స్ 9వ రోజు నిర్మాధిక సమ్మె ధర్నా కార్యక్రమానికి యూనియన్ నాయకులు కె.ప్రశాంతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎల్.ఐ.సి ఎంప్లాయిస్ యూనియన్ ఒంగోలు బ్రాంచ్ కార్యదర్శి పారా శ్రీనివాసరావు ప్రారంభించి మాట్లాడారు. మున్సిపాలిటీ కార్యాలయం, పోస్ట్ ఆఫీస్ పాత రిమ్స్, ఎల్‌ఐసి ఆఫీస్, కరెంట్ ఆఫీస్, ట్రంక్ రోడ్డు, నెల్లూరు బస్టాండ్, షాపుల్లో భిక్షాటన చేశారు. యూనియన్ సిఐటియ నగర ఉపాధ్యక్షులు జి. రమేష్, ఎల్‌ఐసి బ్రాంచ్ ఎంప్లాయిస్ యూనియన్ బి.కిషోర్, ఫణీంద్ర రాజేంద్రప్రసాద్ యూనియన్ నాయకులు కె.వి. సుబ్బమ్మ ,హేమేమో, సిహెచ్ జ్యోతి, కే.శ్రీదేవి, సంధ్యారాణి, నిర్మల, పద్మ, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

#### ఆల్ పెన్షనర్స్ ధర్నా

ఈపిఎఫ్ పెన్షనర్లకు కనీస పెన్షన్, కరువుతో కలిపి రూ.9 వేలు నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు ప్రతి నెల 1న పెన్షన్ మంజూరు చేయాలని పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని సీనియర్ పౌరులకు 50 శాతం పునరుద్ధరించాలని అసోసియేషన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జీ. శేషయ్య, ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాంబాబు తదితరులు ఉన్నారు. యుఈఈయు జిల్లా గౌవర అధ్యక్షులు జీ.వి రాఘవయ్య మద్దతు తెలియజేశారు.

#### సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు

ఏపి సమగ్ర శిక్షా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ప్రాజెక్టులోని వివిధ విభాగాల్లో ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి కాంట్రాక్టు పద్దతిలో మార్చి మినియం టై స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మహిళా అధ్యక్షురాలు కల్పన, ఎస్‌టియు యూనియన్ ఆర్థిక కార్యదర్శి జి.నరసంహారెడ్డి, యుటిఎఫ్ జనరల్ సెక్రటరీ డి.వీరాంజనేయులు, ఏపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసులు, ప్రధానోపాధ్యయులు సంఘం అధ్యక్షులు టిఎల్ కాంతారావు, పెన్షనర్ సంఘం అధ్యక్షులు జీ.వి.శేషయ్య, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు పున్నారావు, డివైఎఫ్ఐ అధ్యక్షులు బాల కోటయ్య, వివిధ సంఘాలు మద్దతు తెలియజేశారు.


## ఒంగోలు నగరపాలక సంస్థ, ఒంగోలు

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్ నెం.
1037/2023-24 నుండి 1120/2023-24 వరకు, తేది : 20-12-2023

| | | టెండర్ నోటీస్ నెం. 1037/2023-24 నుండి 1052/2023-24 వరకు | టెండర్ నోటీస్ నెం. 1053/2023-24 నుండి 1120/2023-24 వరకు |
|---|---|---|---|
| 1. | మొత్తం పనుల సంఖ్య | 16 | 68 |
| 2. | మొత్తం పనుల అంచనా విలువ | రూ. 148.51 లక్షలు | రూ. 977.52 లక్షలు |
| 3. | 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు ప్రారంభ తేది. | 21-12-2023 సాయంత్రం 4 గం॥ నుండి | 22-12-2023 సాయంత్రం 4 గం॥ నుండి |
| 4. | 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు చివరి తేది | 28-12-2023 సాయంత్రం 4.00 గం.ల వరకు | 05-01-2023సాయంత్రం 4.00 గం॥ల వరకు |
| 5. | 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో ప్లేసులో ఆన్‌లైన్ ద్వారా బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయము | 28-12-2023 సాయంత్రం 4.15 గం.ల వరకు | 05-01-2023 సాయంత్రం 4.15 గం॥ల వరకు |
| 6. | ప్రైస్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము | 28-12-2023 సాయంత్రం 4.30 గం.ల వరకు | 05-01-2023 సాయంత్రం 4.30 గం॥లకు |

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా
www.apeprocurement.gov.in
వివరములకు : 98499 06599

సం// కమీషనర్
ఒంగోలు నగరపాలక సంస్థ

## ఘనంగా స్త్రీల క్రిస్మస్ వేడుక



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం జిబిసి రోడ్ శృంగారపురం సిబిజెడ్ చర్చి నందు స్త్రీల క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అతిథిగా ఆలివ్ భూన్ పాల్గొని ఆమె ప్రసంగిస్తూ ఆత్మీయంగా పేదవారైనా ప్రజలకు రక్షణను అందించుటకు యేసుక్రీస్తు ప్రపంచ కేంద్ర స్థానమైన బేత్లే హేములో రక్షకుడిగా, రాజుగా జన్మించాడని, ఆనాడు ప్రభువు జన్మించినప్పుడు గొల్లలు ఆయన గురించి ప్రచురణ పరిచారు. మనం కూడా మన జీవితాల ద్వారా క్రీస్తును ప్రచురణ పరచడమే నిజమైన క్రిస్మస్ అని తెలియజేశారు. జి ఎలీషా రావు క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలిపారు, అనంతరం సాంస్కృతిక కార్యక్ర మాలు, స్త్రీల సమాజం వారిచే కోలాటం, క్రీస్తుని మరు చుట అనే స్కిప్ట్ ప్రదర్శించడం జరిగింది. స్త్రీల కమిటీ వారిచే కేక్ కటింగ్, క్యాండిల్ లైట్ సర్వీస్ తో, పేదవారికి దుప్పట్లు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథి టి. రత్న కుమారి, పాస్టర్ అమ్మ ఎం. డైసీ, వసంతమ్మ, దీనమ్మ, పాస్టర్‌ఎం.పవిత్ర కుమార్, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ జె. క్రిస్టఫర్,స్త్రీల సభ్యులు పాల్గొన్నారు.

**యేసు క్రీస్తు బోధనలు అనుసరణీయం**



రేపల్లె, మేజర్‌న్యూస్: బియేసు చూపిన బాటలో పరిపాలన సాగిస్తున్న వైఎస్ జగన్ కు అందరూ అండగా నిలవాలని పెనుమూడి గ్రామ సర్పంచ్ దారం విజయ్ అన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సెమి క్రిస్మస్ వేడుకలలో దారం మాట్లాడుతూ కుల, మత,ప్రాంతీయ,జాతి భావన లేకుండా పేద,ధనిక అంతరాన్నివైయస్ జగన్ తగ్గిస్తున్నారని తెలిపారు. యేసుక్రీస్తు బోధనల గొప్పదనం గురించి వివరించారు.సమాజంలోని ప్రతి ఒక్కరూ వైయస్ జగన్ కూడా కులం,మతం,ప్రాంతం,జాతి అనే బేధం లేకుండా అందరికి సంక్షేమ ఫలాలు అందే విధంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు.రానున్న కాలంలో వైయస్ జగన్ కు ఎటువంటి సైతాన్లు అడ్డుపడకుండా అందరూ అండగా నిలవాలని కోరారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు సహకారంతో పంచాయతీలు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పెనుమాల సుశీల మెడికొండ సుధాకర్ చంద్రహాసన్ రావు,ఈ.ఓ.పి.ఆర్.డి కె.ఎస్.మల్లిఖార్జున రావు,కామరాజుగడ్డ సౌత్,పెటేరు, మోర్లవారిపాలెం, వైఎస్సార్ పార్టీ ఇంఛార్జిలు కారాని శ్రీనివాసరావు, కనపర్తి రవికిరణ్, యార్లగడ్డ సోమ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేస్ ఫౌండేషన్ ఆర్థిక సాయం



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండ లం చిలుమూరు లంక గ్రామంలో మెర కనపల్లి ప్రసాద్ అనే వ్యక్తి అనారోగ్యంతో బుధవారం మృతి చెందినారు చిలు మూరు లంక గ్రామ పెద్దలు ఈ విష యాన్ని గ్రేస్ ఫౌండేషన్ టీం కి అందజేసి నారు గ్రేస్ ఫౌండేషన్ టీము గ్రేస్ ఫౌండేషన్ చైర్మన్ కైతేపల్లి సాలెం రాజు చెప్పడం జరిగినది వార్త విన్న వెంటనే స్పందించిన గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి సాలెం రాజు మట్టి ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసినారు కార్యక్రమంలో గ్రేస్ ఫౌండేషన్ టీము మరియు చిలుమూరు లంక గ్రామ పెద్దలు తోడేటి ఆదాం తోడేటి శ్యామ్ గుమ్మడి ఆనంద్ రావు కొండేటి చిన్న కొండేటి శామ్యూల్ పాస్టర్ గొరిగిపూడి ఇశ్రాయేలు పాస్టర్ తోడేటి జగన్ మోహన్ రావు తోడేటి యెహోను కర్ర రూబేను పాస్టర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదలకు కార్పొరేట్ వైద్యం అందించటమే జగన్మోహన్ రెడ్డి ధ్యేయం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని పేద, బడుగు బలహీన వర్గాలకు కార్పొరేట్ వైద్యం అందించే దిశగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చర్యలు చేపట్టారని భట్టిప్రోలు ఎంపీపీ దావూరి వెంకటలలితా మల్లేశ్వర రావు, జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీలు పేర్కొన్నారు.బుధ వారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఆరోగ్యశ్రీ పథకం బ్రోచర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు గ్రామ సర్పంచ్ ధారా రవికిరణమయిచన్నయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగ ఎంపీపీ, జడ్పీటీసీలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ ని,రూ 5లక్షల నుండి,రూ 25లక్షల వరకు పెంచి పేద వర్గాలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేశారని తెలియజేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం పేదలకు ఎంతో చేరువైందని,దానిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరింత అభివృద్ధిపరిచి,ఎంత ఖర్చు అయినా భరించేవిధంగా చర్యలు తీసుకున్నారన్నారు. గతంలో మన రాష్ట్రం వరకే ఆరోగ్యశ్రీ వైద్య సేవలు ఉండేవని, ఇప్పుడు హైదరాబాదు, బెంగుళూరు. మద్రాసు తదితర రాష్ట్రాల్లో కూడా ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవచ్చునని ఎంపీపీ తెలిపారు. గతంలో తక్కువ వైద్యశాలలో ఆరోగ్యశ్రీ వైద్య సేవలు అందేవని,ఇప్పుడు ఆవైద్య సేవలు అనేక హాస్పటల్స్ కు అందే విధంగా ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖర్,గ్రామ ఉపసర్పంచ్ బూర్లె రామప్రసాదు, మండల పీహెచ్సీ వైద్యాధికారి,పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచి మనసుతో మంచి ప్రపంచాని సృష్టించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: అందరూ మంచి మనసుతో మంచి ప్రపంచాన్ని సృష్టించడానికి కృషి చేయాలని మౌంట్ ఫోర్ట్ పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ అన్నారు బుధవారం మౌంట్ పోర్టు పాఠశాల నందు సెమీ క్రిస్మస్ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు క్రీస్తు జననం గురించి నాటిక రూపంలో అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ యేసుప్రభు అందరి హృదయాల్లో జన్మించి మంచి మనసుతో మంచి ప్రపంచాన్ని సృష్టించాలని సందేశం ఇచ్చారని తెలిపారు. శాంతి సమాధానాలతో ప్రపంచాన్ని ఉన్నతమైన స్థితిలో ఉండడానికి కారణం ఏసుక్రీస్తు ప్రభువు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ ప్రసాద్ పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి అందరికీ శుభాశీస్సులను అందించారు. అంతేకాక క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని పాఠశాలల్లోని నాలుగు గ్రూపుల మధ్య డాన్స్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ జాన్ పాల్ , ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్లు భిక్షాటన



నగరం, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించకుండా రోడ్డున పడవేయటాన్ని నిరసిస్తూ భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. బుధవారం మండల కేంద్రమైన నగరంలో అంగన్‌వాడీ వర్కర్లు చేస్తున్న నిరసన 9వ రోజుకు చేరింది. కనీస వేతనం అమలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వమని కోరటం నేరమా అంటూ వారు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లు నాయకులు ఎస్. కృష్ణకుమారి, వెంకటలక్ష్మి, నళిని, రాజ్యలక్ష్మి, రజని తదితరులు పాల్గొన్నారు.

# పర్చూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా రిపోర్టర్ రామారావు



పర్చూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పర్చూరు రోటరీ భవనంలో బుధవారం పర్చూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల వర్కింగ్ జర్నలిస్టులు హాజరై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా మార్టూరుకు చెందిన సీనియర్ పాత్రికేయులు నల్లపనేని వెంకట రామా రావు, ఉపాధ్యక్షులుగా షేక్ అమీన్ బాషా, పల్లపోలు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా దండా రామకృష్ణ, కార్యదర్శులుగా అమ్మనబ్రోలు మోహన కృష్ణ, కట్టమూడీ ధనుంజయ్, ట్రెజరర్‌గా గుమ్మడి హనుమంతరావు, కార్యవర్గ సభ్యులుగా షేక్ ఫరీద్, పుట్టా అయ్యన్న బాబు,కుక్కల శివారెడ్డి,యడ్లపల్లి శామ్యూల్, బొల్లాపల్లి బెన్నిబాబు, తాళ్లూరి అనీల్ కుమార్, సలహాదారులుగా షేక్ సుభాని, పనకల భాస్కరావు, గోళ్లమూడి జాన్ సుందరావు రాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజకవర్గం లోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని నూతన కమిటీ నాయకులు స్పష్టం చేశారు.

## ఆర్డీవో కలిసిన పట్టణ బీజేపీ అధ్యక్షులు ఉదయ్ శంకర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ గత వారం కలెక్టర్ దినేష్ కుమార్‌ని కలిసి ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు వినతి పత్రం అందజేశారు. కానీ మరలా ఆర్డీవో నువ్వు కలసి గిద్దలూరు ప్రెస్ క్లబ్ గురించి తెలియజేయగా వెంటనే ఆర్డిఓ స్పందిస్తూ ఈ ఫైల్‌ను గిద్దలూరు తహసిల్దార్‌కి రిఫరెన్స్ చేస్తామని తెలియజేశారు.

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు బాబుతో సాధ్యం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని ఊచా కిరణ్ అన్నారు. బుధవారం మండలంలోని ఆరేపల్లి పంచాయతీలో గల ఊచావారి పాలెం, పులిగడ్డ వారి పాలెం గ్రామాల లోని 224 బూతులు రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు భవిష్యత్ గ్యారెంటీ-బాబు షూరిటీ కార్యక్రమం గ్రామ టిడిపి నాయకుల నిర్వహించారు. గ్రామంలో టిడిపి నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఊచా కిరణ్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి నప్పటి నుండి గ్రామాలలో అభివృద్ధి జరగలేదు, గ్రామాల అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం, జనసేన పార్టీల ప్రభుత్వం అధికారంలోకి రావాలి కనుక 2024 ఎలక్షన్లో ప్రజలు తెలుగుదేశానికి ఓటేసి చంద్రబాబునాయుడు సీఎం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మొగలి పువ్వు శ్రీనివాసరావు, ఊచా లక్ష్మీనారాయణ, ఊచా శ్రీనివాసరావు, మొగిలిపువ్వు రాజేంద్రప్రసాద్, గొల్లపూడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# రేగులచెలకలో రెవెన్యూ అధికారులు గ్రామసభ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగుల చెలక పంచాయితీ రెవెన్యూ పరిధిలో అధికారులు రైతులతో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ పరిధిలోని ఆక్రమణకు గురైన భూములను మినహాయించి రైతులకు సంభందించి రెవెన్యూ వెబ్ ల్యాండ్ పునరుద్ధరించి రైతులకు న్యాయం చేయాలని సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య ఆధ్వర్యంలో రైతులు ప్రజలు రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. గతంలో మండలంలోని ఇతర గ్రామాలకు చెందిన భూఆక్ర మణదారులు కొందరు ప్రభుత్వ రెవెన్యూ భూములు పంచాయితీ స్థలాలను ఆక్రమించుకుని నకిలీ పట్టాదా రు పాసుపుస్తకాలు సృష్టించి రియల్ వ్యాపారంచేస్తూ గ్రామానికి సంబంధం లేని వ్యక్తులమీద కంప్యూటరీకరణ చేపట్టి రెవెన్యూ అధికారుల సహకారంతో రిజిస్ట్రేషన్ చేయించి విక్రయానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసి గ్రామసర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య ఆధ్వర్యంలో గ్రామస్థులు పలుమార్లు జిల్లా ఉన్నతాధికా రులకు పిర్యాదు చేయడంతో అధికారులు విచారణ జరిపి అప్పటి తహశీల్దార్ ను సస్పెండ్ చేసి రేగులచెలక రెవెన్యూ వెబ్ ల్యాండ్ నిలిపివేశారు. గ్రామానికి చెందిన రైతులు బ్యాంకుల ద్వారా రుణాలు ఇతర పథకాలకు 1బి,అడంగల్ అవసరమైనందున సదరు రెవెన్యూ పరిధిలో ఆక్రమణలకు గురైన భూములను మినహాయించి మిగతా భూములపై వెబ్ ల్యాండ్ నిషేదం ఎత్తివే యాలని ఇటీవల సర్పంచ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో ఫిర్యాదు చేయగా స్థానిక రెవెన్యూ అధికారులు గత మూడురోజులుగా



రేగులచెలక పంచాయితీ గ్రామస్థులు రైతులతో గ్రామసభలు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య ఆధ్వర్యంలో రైతులు సక్రమమైన భూములకు సంభందించి వెబ్ ల్యాండ్ అందుబాటులో ఉంచాలని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, రెవెన్యూ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి, రమణయ్య, పలువురు గ్రామస్థులు, రైతులు ఉన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: జిల్లా కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రతిభావంతులైన పేద విద్యార్థుల భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం బంగారు బాటలు వేస్తుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. జగనన్న విదేశీ విద్యా దీవెన, సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక పథకాల ద్వారా నగదు పంపిణీ కార్యక్రమాన్ని తాడేపల్లి లోని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం బటన్ నొక్కి ప్రారంభించారు. వీక్షణ సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్లతోనూ రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడారు. పేద విద్యార్థుల ఉన్నత చదువుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహం ఇస్తుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా 12 మంది ఇతర దేశాలకు వెళ్లి విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. వీరికి రూ.1.35 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. అలాగే సివిల్ సర్వీసెస్ అభ్యర్థులను ప్రోత్సహిస్తూ ఇద్దరికి రూ.మూడు లక్షల నగదు విడుదల చేసిందన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రభు త్వం అండగా ఉంటుందన్నారని. విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెచ్చిందని శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత అన్నారు. భావి భారత పౌరులుగా ఎదుగుతున్న విద్యార్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బంగారు బాటలు వేస్తున్నారని కితాబిచారు. పేదలైన ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులను ప్రభుత్వం ఎంతగానో ఆదుకుని, వారి విద్యకు ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు నేరుగా అందిస్తూ అవినీతి, అక్రమాలను అరిక ట్టారని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధి కారిని జె.రాజదిబోరా, జిల్లా బిసి సంక్షే మ శాఖ ఇన్చార్జి అధికారి బి. అర్జునరావు, సహాయ సంక్షేమ శాఖ అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎం లాగా మేము కూడా నొక్కవలసిన చోట బటన్ నొక్కుతాం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: వినూత్న రీతిలో చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపిన బాపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడీలు.గత తొమ్మిది రోజులు నుండి నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్న బాపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడీలకు మద్దతు తెలిపిన టిడిపి, జనసేన, సిఐటియు, సిపిఐ, సిపిఎం పార్టీలు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా ధిక్కరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలంటూ ఎన్నో సార్లు చెప్పిన లెక్కచేయకుండా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మా అంగన్వాడిలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, మా సమస్యలను పరిష్కరించకపోతే రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి లాగా మేము కూడా నొక్కవలసిన చోట బటన్ నొక్కుతాం అని అంగన్వాడీలు హెచ్చరించారు.

## 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ, సాధికారత అధికారి వారి ఆదేశాల మేరకు బుధవారం సహాయ సాంఘిక సంక్షేమ అధికారి బేస్తవారిపేట వారి పరిధిలోని సహాయ సందేశం సంక్షేమ వసతి గృహంలో విద్యా సంవత్సరంకు 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు, ఈ విద్యా సంవత్సరంకు పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రేరణ తరగతులకు సబ్జెక్టు నిపుణుల చేత బేస్తవారిపేట యశ్వంత్ జూనియర్ కళాశాల నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ ముస్తా అధికారి బేస్తవారిపేట ఈ.రాజేశ్వరమ్మ వసతి గృహ సంక్షేమ అధికారులు, సబ్జెక్టు నిపుణులు బి.రామకృష్ణ, వై.నారాయణ, బివి రమణ, ఎం.మధుసూదన్ రెడ్డి, కెవి రమణయ్య, ఎం. రమేష్ పాల్గొన్నారు.

## మాలధారణ స్వాములకు భోజన వితరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో మాలధారణ చేసి దీక్షలు చేపట్టిన స్వాములకు మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి చెందిన ప్రముఖులు గుడిపాటి రామారావు దంపతులు బుధవారం భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా స్థానిక శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం పీఠం నందు ఇండ్ల వెంకటసత్యం ఆధ్వర్యంలో అయ్యప్ప, గోవిందా, శివ, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు బిక్షవసతి కల్పించిన బిక్షదాతలు గుడిపాటి రామారావు దంపతులను కుటుంబ సభ్యులను పీఠం గురుస్వాములు స్వామి వారి పట్టువస్త్రంతో సత్కరించి అభినందనలు తెలుపుతూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాలధారణ స్వాములు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో విశేష పూజలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉలవపాడులో వేంచేసి యున్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామివార్లకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కే.పి.వి ప్రసాద్ బుధవారం తెలిపారు. ఈనెల 22వ తేదీ ఉదయం 8 గంటలకు స్వామివారికి 108 కళాశాలతో పంచామృత అభిషేకములు, 23వ తేదీ ఉదయం నుండి స్వామివారి గ్రామోత్సవం జరుగును. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

## 10వ తరగతి విద్యార్థులకు స్టడీ క్యాంప్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: సహాయ సాంఘిక సంక్షేమాధికారి, గిద్దలూరు వారి పరిధిలో బుధవారం సాంఘిక సంక్షేమ వసతిగృహములలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు సెయింట్ పాల్స్ బి.యి.డి కళాశాల నందు 'స్టడీ క్యాంపు' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూలు కులముల సంక్షేమము, సాధికారత అధికారి ఎస్.లక్ష్మా నాయక్ ముఖ్య అథిగా పాల్గొనడం జరిగినది. వారు విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి పాఠ్యాంశాలను సమగ్రముగా చదవడంతో పాటు చదివిన అంశాలను పబ్లిక్ పరీక్షలలో ఇచ్చిన ప్రశ్నలకు తగినట్లుగా జవాబు రూపంలో వ్రాయుట ఎంతో ముఖ్యమని, ఇప్పటినుంచే ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విద్యార్థినీ విద్యార్థులకు వారు సూచించారు. ఇందుకోసం రైటింగ్ స్కిల్‌ను పెంపొందించుకొనవలసిన అవసరమున్నదని, పబ్లిక్ పరీక్షలకు 87 రోజులు గడువు ఉన్నందున ఇప్పటి నుండి ప్రతిరోజూ 15 నిమిషాల పాటు వివిధ ప్రశ్నలకు సమాధానము వ్రాయుట సాధన చేయాలని వారు సూచించారు. చిత్రపట రూపములో జవాబు వ్రాయటముపై కూడా దృష్టి పెట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమములో గిద్దలూరు సహాయ సాంఘిక సంక్షేమాధికారి ఎస్.అమ్మాజీ, గిద్దలూరు మండల విద్యాధికారి జె. వేంకటేశ్వర్లు, ముండ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ దేవి, సూర్య విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయులు బ్రహ్మానంద రెడ్డి, గిద్దలూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు మహేశ్, సెయింట్ పాల్స్ బీ.యి.డి కాలేజీ ప్రిన్సిపాల్ రీటా సుగుణ సుందరి తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయవచ్చు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: విద్య వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయచ్చని మండల విద్యాశాఖ అధికారి టి.తులసి కుమారి అన్నారు. మంగళవారం కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు, నైపుణ్యాలను కూడా తెలుసుకోవచ్చు అన్నారు. ఉదయం 10 గంటలకు మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలను ఆమె ప్రారంభించారు. మండలంలోని కొత్తపట్నం, అల్లూరు, ఆలూరు, ఈతముక్కల, గౌండ్లపాలెం, మోటు మాల, కేజీబీవీ పాఠశాలల నుండి సుమారు 69 ప్రదర్శనలు వచ్చాయి. వ్యక్తిగత విభాగంలో 22, బృంద విభాగంలో 38, ఉపాధ్యాయ విభాగంలో 9 మంది పాల్గొన్నారు. వ్యక్తిగత విభాగంలో కే వివేక్, జడ్.పి.హెచ్.ఎస్ ఆలూరు, చంద్రయాన్ ప్రదర్శన మొదటి బహుమతి, డి శ్రీనివాస్ నేచురల్ సోప్ జడ్పీ హెచ్ఎస్ అల్లూరు ద్వితీయ బహుమతి సాధించారు. న్యాయ నిర్ణేతలుగా కే వాసుదేవ మూర్తి జడ్పీ హెచ్ఎస్ రుద్రవరం ఎం లక్ష్మీ కాంతమ్మ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 పద్మావతి కొత్తపట్నం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయు రాలు శ్రీదేవి, అల్లూరు హెచ్ఎం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహానికి ఫ్యాన్లు బహుకరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ 2కి ఒక పెడల్‌స్టోల్ ఫ్యాన్, ఒక సీలింగ్ ఫ్యాన్ విశ్వ మానవ సంక్షేమ సంఘం వారు ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకులు మస్తాన్ రావు మాట్లాడుతూ పిల్లలందరూ క్రమశిక్షణ తో మెలగాలని, పట్టుదలతో కృషితో చదువుకావాలని చెప్పారు. ఉన్నతమైన విలువలతో పెరగాలని చెప్పారు. మీరుకూడా ఝాన్సి లక్ష్మి భాయ్, రాణి రుద్రమదేవి, ఇందిరా గాంధీ లాగా ధైర్య సాహసాలతో పెరగాలని చెప్పారు. ఎలక్ట్రిసిటి ఎస్ఇ సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో పెరగాలని, ప్రతి ఒక్కరూ 21 రోజులు ఏదైనా అలవాటు పడితే అదే అలవాటు అవుతుందని చెప్పారు. ఏపీ స్టేట్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు పద్మావతి గారు మాట్లాడుతూ అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలని, అబ్బాయిలు చాలా మోసం చేస్తారిని, వాళ్ళతో జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు, కొంగర నరసింహం, పంచాయతీ రాజు ఎస్ఇ అప్పల రాజు, సిఏ రాంప్రసాద్, ఎన్ఆర్‌కెయం ప్రొప్రైయిటర్ రాధాకృష్ణ మూర్తి, డిస్ట్రిక్ట్ లైబ్రేరియన్ రిటైర్డ్ గురవ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పాఠశాలలు అభివృద్ధికి దాతలు సహకరించాలని పాఠశాల హెచ్‌యం కోరారు. మండలంలోని పోలవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం కొర్రపాటి కోటేశ్వరరావు ఆర్చన దంపతులు తమ కుమార్తె తేజశ్వని పుట్టినరోజు సందర్బంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఆ పాఠశాలలో 1 నుండి 5తరగతి వరకు చుదువుతున్న 90 మంది విద్యార్థులు కు పుస్తకాలు పంపి ణీ చేశారు. సుమారు 20వేల రూపా యలు విలువ కల్గిన నోట్ బుక్స్, స్టేషన రీ ఐటమ్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొర్రపాటి సుబ్బారావు, సుబ్బమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 9వ రోజుకు అంగన్వాడీల సమ్మె

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మద్దిపాడులో తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 9వ రోజుకు చేరింది. మద్దిపాడులో బిక్షాటన చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. సమస్యలు పరిష్కరించే వరకు వివిధ రూపాలలో తమ నిరసనను తెలియజేస్తామని అంగన్వాడీలు తెలిపారు. ఈ సమ్మెకు మద్దిపాడు అంగన్వాడి ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి నాతాని ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. సమ్మెలో సిఐటియు జిల్లా కార్యదర్శులు బంకా సుబ్బారావు, పల్లాపల్లి ఆంజనేయులు, మండల కార్యదర్శి ఉబ్బ ఆదిలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బ వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎన్.జయప్రద, రజిని, రాధా, ప్రమీల, ఆదిలక్ష్మి, మేరీ, ప్రభావతి, శారద, కళ్యాణి, మద్దిపాడు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతుల జాబితా విడుదల

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఇటీవల సంభవించిన తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతుల జాబితా లను మండల పరిధిలో డిస్ప్లేచేయటం జరిగిందని వి ఏ ఓ అబ్బూరి మైత్రేయి తెలిపారు.భట్టిప్రోలు గ్రామపంచాయతీ కార్యాలయంలో భట్టిప్రోలు రెవెన్యూ పరిధిలోని 600 ఎకరాలలో నష్టపోయిన రైతుల పేర్ల డిస్ప్లేని సర్పంచ్ ధారా రవికిరణమ యిచన్నయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వి ఏ ఓ మైత్రేయి మాట్లాడుతూ పంట నష్టపోయి,జాబితాలో పేర్లు లేని రైతులు ఆర్.బి.కెలలో తెలియపరచాల న్నారు.నష్టపోయిన రైతుల పేర్లు లేని పక్షంలో సదరు పొలాలను పరిశీలించి నమోదు చేయటం జరుగు తుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కోట శ్రీనివాసరావు,గ్రామ ఉపసర్పంచ్ బూర్లే రామప్రసాదు,తిరువీధుల బాలాజీ,సచివాలయ సిబ్బంది,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## నవశకంకు తరలివెల్లిన టీడీపీ నేతలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేపట్టిన యువగళం మంగళవారం తో ముగిసింది. ఆ సందర్భంగా విజయనగరం జిల్లా భోగపురం మండలం లోని పోలిపల్లిలో నవశకం బహిరంగ సభకు మండల టిడిపి నేతలు తరలి వెళ్లారు. బుధవారం జరిగిన సభలో పాల్గొన్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. శంకరాపురం, పోలవరం, ముండ్లమూరు, మారెళ్ల, సుంకరవారి పాలెం, కంభం పాడు, కెల్లంపల్లి గ్రామాలకు చెందిన నాయకులు హాజరు అయ్యారు.మాజీ యంపిపి మందలపు వెంకట రావు, మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, శంకరాపురం సర్పంచ్ కూరపాటి నారాయణ స్వామి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సుంకర రాఘవ రెడ్డి, మాజీ యంపిటిసి జంపని శ్రీను, మందలపు వెంకటేశ్వర్లు, నందయ్య, రామ లక్ష్మణ్, కుమ్మిత పేరా రెడ్డి, కుంటా నాగేశ్వరరావు, చుంచు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రోల్ అబ్జార్వర్ పోలా భాస్కర్



దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయం నందు గల పోలింగ్ కేంద్రాలను రోల్ అబ్జార్వర్ పోలా భాస్కర్ బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సదుపాయాలు ను ఆయన పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రాలు వద్ద రాంప్ ఎర్పాటు చేయాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద వసతులు ను ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు బి.ఎల్.ఓలు ఎన్నికలకు సంబందించి ఏమి చేశారని అడిగారు. ఈ కార్యక్రమంలో ఈ.ఆర్.ఓ లోకేశ్వ రరావు, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## గణిత పరీక్షకు హాజరైన విద్యార్థినీలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గుడిపాటిపల్లి గ్రామానికి చెందిన అభివృద్ధి సేవాసంస్థ చైర్మన్ కడప జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ పగడాల వెంకటేశ్వర రెడ్డి తన పగడాల శోభ జ్ఞాపకార్థం వెలిగండ్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామనుజన్ జన్మదిన సందర్భంగా కనిగిరి తాలూకా స్థాయిలో ఈ బుధవారం నిర్వహించిన లెక్కల ప్రతిభా పరీక్షకు హాజరైన దాదాపు 42 హై స్కూల్‌ల నుండి సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి భోజన వసతి ఏర్పాటు, స్కూల్‌కు 70,000లతో సౌండ్ సిస్టం ఏర్పాటు చేశారు. గతములో 3,50,000లతో ప్రధాన ద్వారం ఏర్పాటు చేసి ఉన్నారు.

## ఆటో తిరగబడి అంగన్వాడీ కార్యకర్తకు గాయాలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఆటో తిరగబడి అంగన్వాడి కార్యకర్తలకు గాయాలు మండల కేంద్రమైన వెలిగండ్ల అంగనవాడి ప్రాజెక్టు పరిధిలో ఇటీవల కార్యకర్తల సమ్మె కారణంగా హనుమంతులపాడు మండలం నుండి మంగళవారం వెలిగండ్ల వస్తుండగా ఆటోల వస్తుండగా కంకణంపాడు పంచాయతీ పరిధిలోని బ్రిడ్జి దగ్గర తిరగబడాలతో అందులో ప్రయాణిస్తున్న దాసరపల్లి అంగన్వాడి కార్యకర్త రాయ వరలక్ష్మికి చేయి కాలు విరిగినవి. కోటా గుళ్ళకు చెందిన విష్ణుప్రియకు నడుము దెబ్బ తగిలింది వీరిని కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

## మట్టిలోని మాణిక్యాలను వెలికి తీయండి

# ప్రపంచానికి పరిచయం చేస్తా: సీఎం జగన్



బాపట్ల, మేజర్‌న్యూస్: మట్టిలోని మాణిక్యాలను వెలికితీయడానికే సచివాలయాల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టను న్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. క్రీడలపై ఆసక్తి ఉన్న క్రీడాకారులను మరింత ప్రోత్సహించడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తయారు చేయడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు. మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో క్రీడలు నిర్వహించాలన్నారు. విజేతలకు బహుమతులు ఇవ్వాలని ఆయన సూచించారు. తదుపరి అధికారులతో ఇలా కలెక్టర్ సమావేశం నిర్వహిం చారు.సచివాలయాల స్థాయిలో క్రీడా బృందాలను అధికారులు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. క్రీడా మైదానాలు సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో క్రీడా పోటీలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. క్రీడాకారులకు భోజనం, వసతి సౌకర్యాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు బాపట్ల జిల్లాలో జయప్రదంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ కె పాల్, డి ఎల్ డి ఓ రాజేష్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ విజయమ్మ, డీఈవో రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## పురోహితుడు బాలసుబ్రహ్మణ్యచారికి వైద్యానికి ఆర్థిక సాయం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘం 283/92 అధ్యక్షులు రావూరి లక్ష్మయ్య ఆధ్వర్యంలో చేయి తెగిపోయిన పౌరోహితుడు బాలసుబ్రమణ్య చారికి ఆర్థిక సాయంగా రూ. 36799లను ఆర్థిక సహకారం అందించారు. సంతనూతలపాడు మండలం గుడిపాడులో నివసిస్తున్న వృత్తి రీత్యా పౌరోహితుడైన బాలసుబ్రహ్మణ్య చారి వారం రోజుల క్రితం యాక్సిడెంట్లో ఎడమ చేయి తెగిపోయి దూరంగా పడి ఇబ్బందిపడి ఆ తెగిన చేయి తీసుకుని ఒంగోలు పట్టణంలో ఏ డాక్టరు హాస్పటల్లో చేర్చుకోక పోయేసరికి వెంటనే గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకుంటున్నాడు. వెంటనే ఆపరేషన్ చేసి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆపరేషన్ చేసి కాపాడారు ఈసందర్భంగా అద్యక్షులు రావూరి లక్ష్మయ్య బృందం తమ వంతు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో దాతల సహకారంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఐసియులో ఉన్న బాధితుడు సుబ్రహ్మణ్యచారికి 36799 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రావూరి లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి నూతక్కి మల్లేశ్వరరావు ఆర్గనైజింగ్ కార్యదర్శి యద్దనపూడి శివప్రసాద్ కోశాధికారి కోశాధికారి కోశాధికారి రంగు రంగనాయకులు, పెద్దలు గొన్న భక్తుల తాతాచారి అందరము కలిసి బాలసుబ్రమణ్య చారిని పరామర్శించి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందించాము. ఈ కార్యక్రమానికి సహకరించిన కార్యవర్గ సభ్యులకు ఆర్థిక సహకారం అందించిన ప్రతి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్య వాదములు తెలియజేస్తున్నాము. రావూరి లక్ష్మ య్య అధ్యక్షులు నూతక్కి మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రంగు నాయకులు, కోశాధికారి కార్య వర్గ సభ్యులు ప్రకాశం జిల్లా ఒంగోలు విశ్వబ్రా హ్మణ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘం పాల్గొన్నారు

## సమస్యలు పరిష్కారం కోసమే ఎఓఐ



దర్శి, మేజర్‌న్యూస్: ఎల్.ఐ.సి ఏవోఐ ఆవిర్బంచింది ఏజెంట్లు సమస్యల పరిష్కారం కోసమేనని ఏవోఐ ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఆర్.రామకోటి రెడ్డి అన్నారు. దర్శి ఎల్ఐసి కార్యాలయం వద్దబుధవారం ఏఓఐ ఆవిర్భావ దినోత్సవం సంధ్భంగా జండాను ఆ సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎస్.కె కాలే భాష ఆధ్వర్యంలో ఏఓఐ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆర్.రామకోటిరెడ్డి మాట్లాడుతూ 2003 డిసెంబర్ 20 తేదీన ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం ఏఓఐ ఆవిర్భవించింది అన్నారు. ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావించిన అనతి కాలంలోనే గ్రూప్ ఇన్సూరెన్స్‌ను 5 లక్షల నుండి 12 లక్షల వరకు పెంచుకోవడం జరిగిందన్నారు అదేవిధంగా గ్రాడ్యుటిని 3 లక్షల నుండి 5 లక్షల వరకు పోరాట ఫలితంగా పెంచిందన్నారు. ఏజెంట్లు మనుగడ కోసం ఎల్ఐసి సంస్థలో 12 పాలసీల నుండి ఆరు పాలసీలకు తగ్గించుకోవడం జరిగిందన్నారు ఏవోయి చేసిన పోరాట ఫలితంగా ఎన్నో సమస్యలు పరిష్కరించుకోవడం జరిగిందని కేంద్ర ప్రభుత్వం పై ప్రవేటి కరణకు వ్యతిరేకంగా పోరాటం చేసిందని పేర్కొన్నారు భవిష్యత్తులో కూడా ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేవి పిచ్చయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ, షటిల్ బాట్మెంటిన్‌లో సెయింట్ ఆన్స్ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల పాలిటెక్నిక్ విద్యార్థుల కబాడి, షటిల్బాట్మెంటిన్ జట్టు జిల్లా స్థాయి పాటీలలో విన్నర్స్ గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరి వనమా రామ కృష్ణా రావు, కళాశాల కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలిపారు. గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజి, కందుకూరులో ఇటీవల జరిగిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్ 2023 (ఐ.పి.యస్.జి.ఎమ్ -23) సందర్భముగా జరిగిన ప్రకాశం జిల్లా స్థాయి గేమ్స్ మరియు స్పోర్ట్స్ పోటీలలో కబాడి జట్టు పోటీలలో పాల్గొన్న 8 జట్లుతో పోటీపడి విన్నర్స్ గెలుపొందినట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు డా.మొయిద వేణు గోపాల రావు తెలిపారు. కబాడి జట్టులో జె.రాఘవేంద్ర, పి.ఖాజా మొహిద్దీన్, ఎన్.శ్రీమధు సాయి, ఎం.గణేష్, ఎస్.జాన్ రాజు, కె.సాయి కృష్ణరాజు, ఎన్.శ్రీకర ప్రసాద్, జి.వెంకట శివ తేజ, పి.శ్రావణ్ కుమార్, ఎన్.వెంకట గౌతమ్‌ల జట్టు ఈ పోటీలలో పాల్గొన్నట్లు కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. ఐ.పి.యస్.జి.ఎమ్ - 23 ఈ సందర్భముగా జరిగిన జిల్లా స్థాయి గేమ్స్, స్పోర్ట్స్ పోటీలలో షటిల్ బాట్మెంటిన్ పోటీలలో పాల్గొన్న 9 జట్లుతో పోటీపడి సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల జట్టు సింగిల్స్ మరియు డబల్స్ ఫైనల్స్‌లో గెలిచి విన్నర్స్‌గా గెలుపొందినట్లు కళాశాల క్రళాశాల ప్రధాన అధ్యాపకులు డా మొయిద వేణు గోపాల రావు తెలిపారు. షటిల్ బాట్మెంటిన్ జట్లు డబల్స్ జట్టులో కె.రిషికుమార్, యం.సూర్యకిరణ్ జట్టు. సింగిల్స్ జట్టులో కె.రిషి కుమార్ ఈ పోటీలలో పాల్గొన్నట్లు కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. రన్నింగ్ గ్రేస్ 100మీటర్ల పోటీలలో పి.ఖాజా మొహిద్దీన్ రన్నర్‌గా గెలిచినట్లు తెలిపారు. ఈ జిల్లాస్థాయి పోటీలలో విన్నర్స్‌గా నిలచిన కబాడి, షటిల్ బాట్మెంటిన్ జట్లు 2024 జనవరి, 4,5,6వ తేదీలలో అనంతపురములో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని కళాశాల డిప్యూటి డైరక్టర్ (పాలిటెక్నిక్) డా. కె.విజయభాస్కర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమణ మూర్తి, వివిధ విభాగాధిపతులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొని కబాడి, షటిల్ బాట్మెంటిన్ జట్ల క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

# క్రీస్తుమార్గం అనుచరణీయం: వెంకట్ గరికపాటి





దర్శి మేజర్ న్యూస్ యేసుక్రీస్తు మార్గం అనుచరణీయం అని ప్రతి ఒక్కరు ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని దర్శి నియోజకవర్గం జనసేన నాయకులు వెంకట్ గరికపాటి అన్నారు. దర్శిలోని పి.జి.ఎన్. కాంప్లెక్స్ లో జనసేన ఆధ్వర్యంలో వెంకట్ గరికపాటి సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పాస్టర్ల దంపతులకు, వితంతువులకు బుధవారం సెమి క్రిస్మస్ పండగ సందర్భంగా 1600 మందికి బట్టల పంపిణీ చేశారు. అనంతరం వచ్చినవారికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ, శాంతి దయ లోకానికి అందించాడు అన్నారు. ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం పరితపించిన మహానుభావుడు యేసుక్రీస్తు అన్నారు. ముందుగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలి



పారు. ముందుగా రాజంపల్లి ముసి ఒడ్డునున్న ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన కార్యకర్తలు, అభిమానులు పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనతో ముందుకెళుతున్నటువంటి ఏకైక పార్టీ జనసేన పార్టీని తమ నాయకుడు పవన్ కళ్యాణ్ సమాజం పట్ల కులమత వర్గాల పట్ల అవగాహన ఉండి నాగరిక సమాజంలో అన్ని మతాల వర్గాల కులాల వారికి సమాన అవకాశాలు ఇచ్చి బంగారు భవిష్యత్తు అవి తరాల వారికి అందించాలని సంకల్పంతో పనిచేస్తున్నారన్నారు. కాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నిలబడతానని జనసేన టిడిపి సమ్మేళనంలో విజయం సాధిస్తానని, దర్శి నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లో వనరులు పుష్కలంగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని, వలసలు నివారించి, శాశ్వత ఉపాధి కల్పించి, భవిష్యత్తులో భావితరాల వారికి వరాలిచ్చే నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఈనెల 24వ తేదీ నుండి జనసేన పార్టీ కార్యాలయంలో గరికపాటి వెంకట్ అందుబాటులో ఉండి దర్శి నియోజకవర్గం అన్ని మండలాల్లో ఉన్న జనసైనికులను అలాగే టిడిపి నాయకులను, కార్యకర్తలను కలిసే యోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు.



యువగళం పాదయాత్ర ముగింపు సభ విజయనగరం జిల్లా పోలిపల్లిలో జరిగిన 'యువగళం నవశకం'లో పాల్గొన్న ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలు తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మాజీ ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, బి.ఎన్.విజయ్‌కుమార్, ముత్తుముల అశోక్‌రెడ్డిలు

-ఒంగోలు, మేజర్‌న్యూస్

# నేడు అద్దంకిలో సిఎం జగన్ జన్మదిన వేడుకలు

అద్దంకి మేజర్‌న్యూస్: వైకాపా అద్దంకి నియోజకవర్గం ఇంచార్జ్ పానెం హనిమి రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలు జరగనున్నట్లు ఆయన ప్రతినిధి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 9:30 గంటలకు ఆర్ అండ్ బి బంగ్లా నందు కేక్ కటింగ్, రక్తదాన కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అనంతరం 10 గంటలకు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు పంపిణీ, 10:40 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు పట్టణ, మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు తదితరులు హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

## నాటి వైయస్ అభిమానమే నేడు జగన్ మీద



- నాటి వైఎస్ వీరాభిమాని
- వైఎస్ మరణించిన వార్త తట్టుకోలేక పక్షం రోజులపాటు నిరాహారుడు
- నేడు సీఎం జగన్ జన్మదిన వేడుకలు సందర్భంగా భారీ అన్నదానం నిర్వహించేందుకు ముందుకు వచ్చిన గంటా రమణయ్య
- సీఎం జగన్ జన్మదిన వేడుకలు తెలియజేస్తూ భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన గంటా
- గంటా రమణయ్యను అభినందించిన వైసీపీ శ్రేణులు

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డికి వీరాభిమానిగా ఆనాడు సామాన్య జీవనం గడిపిన చట్టుమడుగు గ్రామానికి చెందిన గంటా రమణయ్య వైయస్ రాజశేఖర్ రెడ్డి మృతి చెందారన్న వార్త జీర్ణించుకోలేక 15 రోజులపాటు నిరాహార దీక్షకునిగా ఉన్నారు. అనంతరం రాష్ట్రంలో జరిగిన పరిణామాలలో జగన్ మోహన్ రెడ్డితోనే ఉంటూ వైఎస్సార్ లో కొనసాగుతున్నారు. అయితే నాటి పరిస్థితులలో రాజశేఖర్ రెడ్డికి వీర విధేయతగా ఉన్న గంటా రమణయ్య తల్లిదండ్రుల ఆశీస్సులతో నేడు తన ఆర్థిక పరిస్థితులు మెరుగుపడిన దృష్ట్యా సీఎం జగన్ పీఠం అధిష్టించిన విషయాన్ని సంతోషిస్తూ నేడు ఆయన జన్మదిన వేడుకలను క్రియాశీలక పాత్ర పోషించడమే కాక జన్మదిన వేడుకల ఏర్పాటులో పూర్తిగా తానే భరిస్తానని వైసీపీ శ్రేణులకు నాయకులకు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను భారీగా నిర్వహించేందుకు వైయస్సార్ నాయకులతో కలిసి ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని పలు గ్రామాలలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నేడు సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా భారీ అన్నదానం తన వంతుగా నిర్వహిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక సామాన్యుడు కూడా జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ముందుకు వచ్చాడంటే సామాన్యుల పట్ల వైయస్సార్ కుటుంబం ఏ విధంగా ఉందో గంటా రమణయ్య ఉదాహరణ అని వైసీపీ శ్రేణులు ఒకంత ఆనందం ఉత్తేజాన్ని మండల వ్యాప్తంగా వ్యక్తం చేస్తున్నారు. నేడు ఉదయం 10 గంటలకు పట్టణంలోని అనిల్ గార్డెన్స్‌లో జరుగు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గంటా రమణయ్య తెలిపారు.

## యువగళం ముగింపు సభలో టిడిపి శ్రేణులు



దొనకొండ, మేజర్‌న్యూస్: ఎండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభకు దొనకొండ మండల నుంచి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 66వ రోజు జనచైతన్య యాత్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా జనచైతన్య యాత్ర 66వ రోజు ఒంగోలులోని 24వ డివిజన్ సమైక్య నగర్‌లో పర్యటించి ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు పోకల హనుమంతు రావు, ఆకుపాటి ఉష, వీర మహిళ మాదాసు సాయి నాయుడు, జనసేన నాయకులు అరవింద్ బాబు ముత్యాల, నరసింహారావు, చెన్ను నరేష్, అవినాష్ నాయుడు, నాగరాజు ఈదుపల్లి, ఉంగరాల వాసు, యాదల సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆగంతకులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: క్విడ్ క్యాష్ అత్యవసరమని, ఫోన్ పే ద్వారా నగదు బదిలీ చేయిస్తామని, కమిషన్ తీసుకొని డబ్బులు ఇవ్వమంటూ వచ్చే అపరిచిత వ్యక్తులు పట్ల తస్మాత్ జాగ్రత్త అని ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ హెచ్చరించారు. బుధవారం పత్రికా ప్రకటన ద్వారా పలు జాగ్రత్తలు సూచించారు. ఆగంతకులు తమకి ల్యాండ్ రిజిస్ట్రేషన్, గోల్డ్ కొనుగోలు నిమిత్తం, హాస్పిటల్ మరియు ఇతర పనులకు లిక్విడ్ క్యాష్ తక్కువయిందని చెప్పి, తాము దొంగిలించిన మొబైల్ ఫోన్ ఫోన్ పే ద్వారా అమౌంట్ బదిలీ చేయించి డబ్బులు తీసుకుంటారని, ఫోన్ పోయిన వ్యక్తి సైబర్ సెల్‌లో కంప్లైంట్ ఇచ్చిన వెంటనే ఆ ట్రాన్సక్షన్ ఫ్రీజ్ చేయడం లేదా మన అకౌంట్ ను హోల్డ్ చేయుట వంటివి జరిగి పలు ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. ఇటీవల పొదిలిలో ఒక బ్యాంకు సర్వీస్ పాయింట్ కు గుర్తు తెలియని వ్యక్తి వచ్చి, తనకు రిజిస్ట్రేషన్ నిమిత్తం డబ్బులు తక్కువ అయినాయని, తన స్నేహితుని నుండి ఫోన్ పే ద్వారా నగదు బదిలీ చేయిస్తానని, కమిషన్ తీసుకొని తనకు డబ్బులు ఇవ్వమని అడిగి, మొబైల్ ఫోన్ ఫోన్‌పే ద్వారా రూ.59,500 లు, సర్వీస్ పాయింట్ ఓనర్ ఫోన్ పే అకౌంట్ కి బదిలీ చేయించి, కమిషన్ చెల్లించి లిక్విడ్ క్యాష్ తీసుకొని వెళ్ళినాడు. కానీ వాస్తవానికి బెంగళూరుకు చెందిన ఒక వ్యక్తి మొబైల్ ను దొంగిలించి, సహ ముద్దాయి సహకారంతో, ఆ మొబైల్ ఫోన్ పే నుండి, బ్యాంకు సర్వీస్ పాయింట్ ఓనర్ కి నగదు ఫోన్ పే చేయించి, డబ్బులు తీసుకోగా, మొబైల్, డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తి సైబర్ సెల్‌లో ఫిర్యాదు ఇవ్వటం వలన సర్వీస్ పాయింట్ ఓనర్ ఫోన్ పే ఖాతాను బ్లాక్ చేయటం జరిగింది. ఇలాగే పలుచోట్ల దుకాణదారుల వద్ద



నుండి ఫోన్ పే చేయించి వివిధ వస్తువులు తీసుకుని వెళ్ళటం జరుగుతున్నది. ఇటువంటి మోసాల పట్ల ప్రజలు చైతన్య వంతులు కావాలన్నారు. ఈ తరహా మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు. సర్వీస్ పాయింట్ నిర్వాహకులు, దుకాణదారులు ఎవరైనా వ్యక్తులు ఈ తరహాలో డబ్బులు కావాలని వస్తే, వారి పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని, ఆధార్ కార్డు, ఫోటో, సంతకం, ఫోన్ నెంబర్ తీసుకోవాలని, ఏరోజు, ఏ సమయం ఖచ్చితంగా ఒక రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని,అదే విధంగా వారి యొక్క ఫోన్ నెంబర్ ను చెక్ చేసుకోవాలని, తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

## కమిషనర్‌కు మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు అందజేత



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 26వ తేదీ నుంచి మున్సిపాలిటీలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె చేస్తున్నామని బుధవారం గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వై రామకృష్ణయ్య గారికి మున్సిపల్ కార్మికులు సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జి నాగయ్య మాట్లాడుతూ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న పారిశుధ్య ఇంజనీరింగ్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని పనిచేస్తూ చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని రిటైర్డ్ అయిన మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఇంజనీరింగ్ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో ఈనెల 26వ తేదీ నుంచి రాష్ట్రంలో ఉన్న అన్ని మున్సిపాలిటీలో నిరవధిక సమ్మె చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఎం.మురళి, పి.రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పాదిలికొండ పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్స్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధుల నుంచి ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.రామ సుబ్బారెడ్డికి బుధవారం అందజేయగా వాటిని పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాత డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు స్టడీ మెటీరియల్స్‌ను సద్వినియోగ పరుచుకొని బాగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.రామ సుబ్బారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని దాతను అభినందించగా విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వ్యాసరచన పోటీకి హాజరైన విద్యార్థులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో పిడతల ఫౌండేషన్ తరపున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి పిడతల వెంకట రమేష్ కుమార్ రెడ్డి ఈనెల 25న భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి పుట్టినరోజు సందర్భంగా గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు 8, 9, 10 తరగతి తరగతులకు వ్యాసరచన ఆధునిక సమైక్యత వాది భారత ఆణిముత్యం అటల్ బిహారీ వాజ్‌పేయి అనే టాపిక్‌పై నిర్వహించారు. పాఠశాలల యాజమాన్యులు విద్యార్థిని విద్యార్థులను ఈ వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రైవేట్ పాఠశాలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కూడా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందించబడునని తెలిపారు.



# అంగన్వాడీలపై జగన్ హామీ నిలబెట్టుకోవాలి





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆడుదాం ఆంధ్ర పేరుతో ఆటలకు రూ 100 కోట్లు కేటాయించిన జగన్ ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక హెచ్‌సిఎం కాలేజి ఎదురుగ ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద 9 రోజులనుంచి రాష్ట్రంలో జరుగుతున్న అంగన్వాడీ సమస్యల పరిష్కారంపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్ర రావు మాట్లాడుతు 2019 ఎన్నికలప్పుడు తెలంగాణ అంగన్వాడీలకంటే 1000 రూపాయలు అధనంగా చెల్లిస్తానాంటూ అంగన్వాడీలచే ఓట్లు వేయించుకున్న జగన్ ప్రభుత్వం అంగన్వాడీలకు నాలుగున్నర ఏళ్లయిన నాలుగు రూపాయలు కూడా పెంచలేదన్నారు. అలాగే ఫిబ్రవరి 2022 సంవత్సరంలో అంగన్వాడీ లకు గ్రాడ్యుటీ ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు చెప్తే జగన్ ప్రభుత్వం తప్ప దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయాన్నారు. అంగన్వాడీలను జగన్ ప్రభుత్వంలోని కొందరు మంత్రులు దుర్భాషలడం కండకావరానికి నిదర్శనం అన్నారు. అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలకొట్టించి వాలంటీర్లకు అప్పగించడం జగన్ కు అంగన్వాడీలా పట్ల ఉన్న అభిమానానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమం లో దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు చప్పిడి వెంగల రావు, మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు సృజన్ మాదిగ, బిసి సంక్షేమ సమితి అధ్యక్షులు బంక చిరంజీవి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దార అంజయ్య, తానికొండ ఆనంద్, పాలేటి శ్రీనివాస్ రావు, తదితరులు ఉన్నారు.

**గిద్దలూరులో...**

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మె గిద్దలూరు ప్రాజెక్టులో 9వ రోజు కొనసాగింది. స్థానిక ఎమ్మార్వో కార్యాలయం దగ్గర సమ్మె శిబిరం కొనసాగింది ఈ సమ్మె శిబిరంలో నినాదాలు చేస్తున్న అంగన్వాడి ఆయా, నరవ గ్రామం అయినా కుమారి అంగన్వాడి టీచర్ దిగువమెట్ట ఎస్టీ కాలనీ నాగమణి బాయ్ ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తూ సొమ్మసిల్లి పడిపోవడం జరిగింది. వీరిని వెంటనే 108 ఫోన్ చేసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. సందర్భంగా అంగన్వాడీ యూనియన్ నాయకురాలు ఈ స్వర్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సమ్మెను కొనసాగిస్తామని హక్కులు సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఏ.మున్నా విజయలక్ష్మి, అంకమ్మ, సీఐటీయూ నాయకులు టి.ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

# 2024 ఎన్నికల్లో జిల్లా వాసులకే అవకాశం ఇవ్వాలి: సుజన్ మాదిగ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 2024 ఎన్నికల్లో ఎస్సీ రిజర్వుడు స్థానాలలో, జిల్లా వాసులకే అవకాశం ఇవ్వాలని సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. ఈరోజు అంబేద్కర్ భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్థానికులకే అవకాశం ఇవ్వాలని, ఇతర జిల్లాల నుండి వచ్చిన వారితో పోటీ చేయించడం సరైన చర్య కాదని ఆయన అన్నారు. ఎందువలనంటే ఇతర జిల్లాల నుండి వచ్చిన వారికి, నియోజకవర్గంలో పట్టు ఉండదని, ఒకవేళ వచ్చినవారు గట్టివారైనప్పటికీ, స్థానిక అగ్రకులాల వారి పెత్తనం చేసే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. కొత్త అభ్యర్థికి నియోజకవర్గం గురించి తెలుసు కోవడానికి, కనీసం రెండు సంవత్సరాలపైగా పడుతుందని, మరల అతను అన్ని తెలుసుకునే లోపు, అతనిపై స్థానిక నాయకులు అభియోగాలు లేవనెత్తురారని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా కేవలం ఎస్సీ రిజర్వుడు స్థానాలలోనే ఇతర జిల్లాల వారిని ఇన్చార్జులుగా నియమిస్తున్నారని, జనరల్ స్థానాల్లో స్థానికులకు అవకాశం ఇస్తున్నారని, అంటే జనరల్ స్థానాల్లో పోటీ చేసే వారికి ఒక న్యాయం, రిజర్వ్ స్థానాల్లో పోటీ చేసే వారికి ఒక న్యాయంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. తప్పనిసరిగా రాబోవు ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు, జిల్లాలో ఉండే మీ మీ పార్టీల నాయకులకు మాత్రమే అవకాశం కల్పించాలని, బయట జిల్లాల నుండి వచ్చి ఇక్కడ పోటీ చేసే వారిని, తప్పనిసరిగా ఓడిస్తామని సుజన్ మాదిగ అన్నారు.

ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు చప్పిడి వెంగళరావు, మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు పాలడుగు రమేష్, మాదిగ సంక్షేమ పోరాట సమితి నాయకులు శేఖర్ మాదిగ, కుమార్ మాదిగ, అభిషేక్ మాదిగ, సాంత్వన ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు జై కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా జరిగిన ఉపాధి హామీ పథకంపై చర్చా వేదిక



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో మండలంలోని 21 పంచాయతీ గ్రామాల్లో 8 కోట్ల 61 లక్ష 19571 ఖర్చు పెట్టినట్లు ఏపీఓ శ్రీనివాస్ నాయక్ తెలిపారు మంగళవారం నాడు వెలిగండ్ల మండలంలో సామాజిక తనిఖీ లో భాగంగా వారు వెల్లడించారు పంచాయతీరాజ్ కింద 77 లక్షల 98 2011 ఖర్చు చేసినట్లు అలాగే ఆర్డబ్ల్యూఎస్ కింద340750 రూపాయలు ఎస్ఎస్సి ఏ కింద 10 లక్షల 74,492 మొత్తం మండలంలోని 21 పంచాయతీలలో 791 పనులకు గాను 9,53,25,024 రూపాయలు ఖర్చు చేసినట్లు వారు తెలిపారు ఈ నెల 10 నుండి క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరిగిందని వారు అన్నారు ఇందులో పలు పంచాయతీలో మాస్టర్ల నిర్వహించడంలో పాలు గుర్తించి వారు చేసిన పనుల్లో రికార్డులలో నమోదు చేసిన కొలతలు వ్యత్యాసం గుర్తించారన్నారు. 21 పంచాయతీలలో ఆరు లక్షల 65 వేల రూపాయలు రికవరీగా గుర్తించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్వామా పీడీ సీనా రెడ్డి, ఎంపీడీవో సుకుమార్, డివిజ యూన్నీ, అంబుష్ మెన్ శ్రీకాంత్ రెడ్డి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## కంభంలో త్రీఫేస్ కరెంట్ ఏర్పాటు

కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని అర్బన్ కాలనీలో ఎస్టీ యానాది రెండవ లైనులో వీధి స్తంభాలకు థర్డ్ వైర్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి వీధి స్తంభాలకు థర్డ్ వైర్ ఏర్పాటు చేసి వీధి దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో కంభం ఎగ్జిక్యూటివ్ అధికారి డి.బ్రహ్మయ్య, సచివాలయం 4 కార్యదర్శి పి.కృష్ణమోహన్ రెడ్డి, విద్యుత్ ఏఈ వెంకట నర్సయ్య,స్థానిక వార్డు మెంబర్ డాక్టర్ సద్దాం హుస్సేన్, పంచాయతీ ఎలక్ట్రీషియన్స్ గౌస్, కృష్ణ, రంగయ్య, విద్యుత్ లైన్ మెన్ రవీంద్రారెడ్డి,అసిస్టెంట్ లైన్ మెన్ కోటేశ్వరరావు పాల్గొన్నారు. తమ చిరకాల సమస్యను పరిష్కరించిన కంభం సర్పంచ్, ఉప సర్పంచ్‌కు స్థానిక ఎస్టీ యానాది ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



# వైసీపిని అప్రతిష్ట పాలు చేసేందుకు ఎల్లో మీడియా కుట్ర

## మంత్రి ఆదిమూలపు సురేష్



కనిగిరి, మేజర్‌న్యూస్: తాను కొండేపి వలస వెళ్లానని ఎల్లో మీడియా రాస్తున్నదని టీడీపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చంద్రగిరి నుండి కుప్పం, బావమరిది నందమూరి బాలకృష్ణ సొంత ప్రాంతం గుడివాడ నుండి హిందూపురం వెళ్లి పోటీ చేయలేదా అని వలసలు కావా అని ప్రశ్నించారు. వైసీపిని అప్రతిష్ట పాలు చేసేందుకు ఎల్లో మీడియా కుట్ర పన్ని పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నదని విమర్శించారు. బుధవారం కనిగిరి ఏయంసి పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ వైసీపి పాలనలో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ, వెనుకబడిన వర్గాల వారికి రాజకీయంగా సముచిత స్థానం కల్పించారని అన్నారు. నవరత్నాల ద్వారా అన్ని వర్గాల పేదలకు సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అందిస్తున్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో బుర్రా మధుసూదన్ యాదవ్ గెలిచి బీసిల కోటాలో మంత్రి అవుతారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైసీపిని ఆదరించాలని కోరారు. ఏఎంసీ చైర్మన్, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించి పాస్టర్లకు, ముస్లిం ఇమామ్‌లకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, యంపిపిలు దంతులూరి ప్రకాశం, గాయం సావిత్రి, జి.లక్ష్మి, జాహ్నవి, వాసవి సత్రాల అధ్యక్షులు దేవకీ వెంకటేశ్వర్లు, వైసీపి మండల కన్వీనర్లు సంగు సుబ్బారెడ్డి, జి.హుస్సేన్ రెడ్డి, బి.వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, సీనియర్ వైసీపి నాయకులు మూలే మాలకొండారెడ్డి, రామనబోయిన శ్రీనివాస్, షేక్ బుజ్జి, డాక్టర్ పి.మురళీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 9వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అంగనవాడి సమస్యల మీద రాష్ట్రంగా జరుగుతున్న నిరవధిక సమ్మె వెలిగండ్ల ప్రాజెక్టు నందు 9వ రోజు జరిగినది. ఈ సమ్మెకు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ హాజరై మాట్లాడుతూ ఆటోలో సమ్మెకు వస్తున్న హెచ్ఎంపాడు మండలం వాసులు ఆటో తిరగబడి తీవ్ర గాయాలు పాలైనదాసలపల్లి అంగన్వాడి టీచర్ వరలక్ష్మి, వర్కర్స్ హెల్పర్లుకి తీవ్ర మనస్తాపం కలిగించిందని, వారు త్వరలో కోరుకోవాలని జిల్లా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కోరటం జరిగింది. అనంతరం సమ్మెను ఉద్దేశించి అన్నపూర్ణగారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వాటాల ప్రకారం 60 , 40 శాతం ప్రకారం నడుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి యొక్క వేతనాల మీద పట్టించుకోవటం లేదని, రాష్ట్రంలో 55605 అంగన్వాడీ కేంద్రాలలో 1 లక్ష 6వేల మంది సేవలందిస్తున్నారని వారన్నారు. సెంటర్లలో ఒక్కొక్క లబ్ధుదారునికి 1,25పైసలు చొప్పున ఇచ్చే దానిలో కూరగాయలు, కారం, పసుపు, తాలింపు గింజలు, సాంబార్ పొడి, ఉప్పు తదితరవి తెచ్చుకుని చేయవలసి వస్తుందని, అవి కూడా 60 శాతానికి పైగా అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పెట్టుబడి పెట్టుకొని చేస్తున్నారని 2017 నుంచి రావలసిన అద్దె బిల్లులు, టిఏ బిల్లులు ఇంతవరకు రాలేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి అంగనవాడిని ఆదుకోవాలని లేకపోతే 1,6,000 మంది, వారికి తోడైయే కుటుంబాలను కలుపుకొని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య, అంగనవాడి వర్కర్స్ అండ్ డెల్పర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ రఫియా, సుధారాణి, రెడ్డెమ్మ తిరుపతమ్మ, గొర్రె మచ్చు సలోమి, నాగేంద్రమ్మ, ఆదిలక్ష్మమ్మ, మల్లేశ్వరి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన అంగన్‌వాడీలకు వైద్య ఖర్చు ప్రభుత్వం భరించాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: హనుమంతులపాడు మండలం నుండి వెలిగండ్ల ప్రాజెక్టు కార్యాలయం దగ్గర జరిగే ఆందోళన పోరాటంలో పాల్గొనేందుకు వస్తూ ప్రమాదానికి గురైనటువంటి అంగనవాడి టీచర్లను అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ పరామర్శించారు. కనిగిరి ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న దాసలపల్లి అంగనవాడి టీచర్ రాయ వరలక్ష్మి కోటగుండ్ల హెల్పర్ మల్కాపురం విష్ణు ప్రియను కలుసుకొని వారి ఆరోగ్య పరిస్థితులు స్థానిక వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వరలక్ష్మికి చెయ్యి కాలు బోన్ ఫ్యాక్చర్ కావడంతో ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితి ఉందని విష్ణుప్రియకు చెయ్యి నడుము భాగాన దెబ్బలు ఉన్నాయని స్థానిక సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వల్ల ఈరోజు అంగన్వాడీ టీచర్లు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాటం నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు ప్రభుత్వం సకాలంలో స్పందించి ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఉంటే ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి కావని తెలిపారు. ఇరువురికి అవసరమైనటువంటి వైద్య సహాయాన్ని అందుకు అవసరమైన ఖర్చులు ప్రభుత్వము అందించాలని వీరు డిమాండ్ చేశారు. సరైన రోడ్ల సౌకర్యం లేకపోవడం రవాణా సౌకర్యం లేకపోవడం ప్రజలు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించడం వలన నిరంతరం ఎలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అభివృద్ధి జపం చేసే రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలాంటివి గమనించకపోవడం అత్యంత దుర్మార్గమైన పరిస్థితి అని తెలిపారు. అంగనవాడి యూనియన్ తరపున ఇరువురి కుటుంబాలకు అండగా ఉంటామని ఇరువురి కుటుంబ సభ్యులు భరోసా ఇచ్చారు పోరాటం విజయం సాధించేంత వరకు కొనసాగిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆస్పత్రిలో అన్నపూర్ణతో పాటు సిఐటియు నాయకులు పిసి కేశవరావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్రతోపాటు అంగనవాడి టీచర్ కుమారుడు రాయ చిన్నపరెడ్డి ఉన్నారు.



## యువగళం ముగింపు సభకు బయలుదేరిన టిడిపి నాయకులు

పొదిలి, మేజర్‌న్యూస్: విజయనగరం పోలేపల్లి గ్రామంలో బుధవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం ముగింపు సభకు టిడిపి నాయకులు ఒంగోలు నుండి బయలుదేరి వెళ్లారు. యువ గళం ముగింపు సభకు వెళ్లిన వారిలో మార్కాపురం, దర్శి, కొండేపి నియోజకవర్గ తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకట సత్యనారాయణ ,రాష్ట్ర పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ దర్శి మండల పార్టీ కన్వీనర్ చెట్టమ్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు గ్రామానికి చెందిన వెలిచెర్ల చంద్రశేఖరరావు వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నెల్లూరు జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీగా, అదే గ్రామానికి చెందిన కోటు.కోటయ్య జిల్లా ఐటీ వింగ్ సెక్రెటరీగా పార్టీ బుధవారం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి, కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## రైతులకు అవగాహన సదస్సు



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని మల్లంపేట గ్రామంలో ఓం సాయి సీడ్స్ అండ్ పెస్టిసైడ్ వినుకొండవారి నేతృత్వంలో వరద సీడ్స్ వారి ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వరద సీడ్ జోనల్ మేనేజర్ కరుణాకర్ మాట్లాడుతూ వరదా సీడ్స్ వారి వివిఎస్‌హెచ్128 మిరప రకం వైరస్, బొబ్బర ముడతలను తట్టుకొని అధిక దిగుబడిని ఇచ్చేందుకు ఎంతగానో రైతులకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఏరియా మేనేజర్ ఫణిభూషణ్, సేల్స్ ఆఫీసర్ రవి, డిస్ట్రిబ్యూటర్స్ నల్లపాటి కోటయ్య, నాలి వెంకటేశ్వర్లు, శివ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 22న వెలిగండ్లలో కలెక్టర్ స్పందన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఈనెల 22వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రత్యేక స్పందన కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో తాతపూడి సుకుమార్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్పందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. ఆయనతోపాటు జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారని మండల స్థాయి అధికారులు ప్రతి ఒక్కరు హాజరవ్వాలని తెలిపారు. మండలంలోని ప్రజలు స్పందన కార్యక్రమాన్ని వినియోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

## వేరుశనగ విత్తనాల పంపిణీ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీలోని అలగాయపాలెం గ్రామ రైతు భరోసా కేంద్రం నందు కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు ప్రిన్సిపల్ సైంటిస్ట్ జి.ప్రసాద్ బాబు, మండల వ్యవసాయాధికారిణి బి.తిరుమల జ్యోతి అధ్యక్షతన రైతులకు శిక్షణ తరగతులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేరుశనగ నూతన రకాలు, విత్తన శుద్ధి, జీవశిలీంద్రనాశిని, కలుపు మందులు, జిప్సం, జింక్, బోరాన్ ప్రయోజనాలు, ఎరువుల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ పద్ధతుల మీద రైతులకు పూర్తి అవగాహన కల్పించారు.అనంతరం మిచౌంగ్ తుఫాన్ నష్టపోయిన రైతులకు 80 శాతం రాయితీపై వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాయిల తిరుపతి, మురళీకృష్ణ, కోటిరెడ్డి, గ్రామ రైతులు, వ్యవసాయ గ్రామ సహాయకులు వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయ వ్యవస్థ ద్వారానే గ్రామ స్వరాజ్యం సాధ్యం

## సచివాలయాలు, ఆర్‌బికే, హెల్త్ సెంటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పి





పొదిలి, మేజర్‌న్యూస్: సచివాలయాల వ్యవస్థ ద్వారానే పూజ్య బాపూజీ కన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమని మార్కాపురం శాసనసభ్యులు కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని ఆముదాలపల్లి, కంబాలపాడు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సచివాలయాలు, ఆర్ బి కె, వైయస్సార్ హెల్త్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకొని వచ్చారన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆంధ్ర రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేపట్టాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో శ్రీకృష్ణ, ఈ ఓఆర్‌డి కృష్ణ, ఏవో షేక్ జైనులాబ్దిన్, పంచాయతీ రాజ్ ఏఈ షేక్ మస్తాన్ వలి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, నగర పంచాయతీ వైకాపా కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు, ఆముదాలపల్లి సర్పంచ్ సిరిమల్లె శ్రీనివాస్ యాదవ్, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ల ఈశ్వర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు కొత్త పులి బ్రహ్మారెడ్డి, రాముల వీడు శ్రీనివాసరెడ్డి, నగర పంచాయతీ బీసీసెల్ అధ్యక్షులు పులిగొర్ల శ్రీనివాస్‌యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు, జూపల్లి ఏడుకొండలు, సొసైటీ అధ్యక్షులు కామసాని వెంకటేశ్వర్ రెడ్డి, మందలపు శ్రీనివాసరెడ్డి, ఏటి నారాయణ, ఏటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కృష్ణ చైతన్య



అద్దంకి మేజర్‌న్యూస్: కొరిసపాడు మండలం రావినూతల గ్రామానికి చెందిన కారుసాల హరిబాబు కుమారుడి వివాహం టిటిడి కళ్యాణ మండపం నందు బుధవారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమానికి శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య హాజరై నూతన వధూవరులు మణికంఠ సోనీప్రియాంక లను ఆశీర్వ దించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులున్నారు.

**నేడు ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు...**

శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో సింగరకొండ రోడ్డు లోని వైయస్సార్సీపి పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఉదయం జరగనున్నట్లు ఆయన ప్రతినిధి తెలియజేశారు. కేక్ కటింగ్, అనంతరం అన్నదానం తో పాటు పలు సేవా కార్యక్రమాలు మరియు సెమీ క్రిస్మస్ వేడుకలు జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు, తదితరులు పాల్గొనవలసిందిగా వారు కోరారు.

## పంచాయతీ రాజ్ విభాగ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులుగా కుమ్మర బ్రహ్మయ్య ఎన్నిక



కందుకూరు, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా పంచాయతీ రాజ్ విభాగ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులుగా కుమ్మర బ్రహ్మయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా కుమ్మర బ్రహ్మయ్య స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. బ్రహ్మయ్య మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారికి పార్టీ గుర్తింపు ఉంటుందని వెల్లడించారు. తనకు ఈ పదవిని అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డికు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వైసిపి నాయకులు బ్రహ్మయ్యకు దృశ్యాలువ కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు గంగవరపు వెంకటరావు, మాజీ ఏఎంసి చైర్మన్ తోకల కొండయ్య కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు, అప్పన బోయిన రామయ్య, మర్లపాడు మాజీ సర్పంచ్ బుర్ర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## భవ్యరామమందిర శోభాయాత్రలో నళినీదేవి




ఉలవపాడు, మేజర్‌న్యూస్: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యం లో శ్రీ రామజన్మ భూమి తీర్థ ట్రస్ట్ నుండి వచ్చిన అక్షింతల వితరణ కార్యక్రమం బుధవారం జరిగింది. అయోధ్య లో భవ్య రామ మందిర నిర్మాణం పూర్తి అయ్యి జనవరి 22 న ప్రారంభోత్సవం కానుంది. ఈ సందర్భం గా అయోధ్య నుంచి అక్షింతలు, ఆహ్వాన పత్రికలూ , మందిరం చిత్రపటాలు ప్రతి మండలానికి రావడం జరిగిందింది. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యం లో వీటి వితరణ మరియు శోభా యాత్ర కార్యక్రమాలు స్థానిక వేణుగోపాల స్వామి దేవస్థానం లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ ఉన్నం నళిని దేవి , విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యవాహ కోటేశ్వరరావు గారు మరియు జిల్లా కార్యవాహ సత్యనారాయణ గారు పాల్గొనడం జరిగింది .

## వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ ప్రశంసనీయం:యంపిపి

సిఎస్ పురం,మేజర్ న్యూస్,, మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో చెన్నపునాయునిపల్లె పాఠశాల విద్యార్థుల ప్రతిభ అభినందనీయమని మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సిఎస్ పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన మండలస్థాయి సైన్స్ ఫేర్ ప్రదర్శనలో చెన్నపునాయునిపల్లె ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు షేక్ ఖాదర్ ఇర్ఫాన్, చరణ్ తేజ ఇస్రోరాకెట్ నమూనా చేసి మండలస్థాయిలో ద్వితీయస్థానం సాధించిన సందర్భంగా యంపిపి, పలువురు నాయకులు విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.ఈసందర్భంగా యంపిపి మాట్లాడుతూ విద్యార్థులను అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలని అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేస్తున్నట్లు విద్యార్థులు కష్టపడి చదివి అన్నిరంగాల్లో ఉన్నతస్థాయిలో రాణించాలని అన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, నాయకులు చిట్టిబోయిన వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ బాషా, జయరాములు, పోలయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయం భవనం త్వరలో ప్రారంభం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామసచివాలయం భవనం పనులన్నీ పూర్తిచేసి త్వరలో ప్రారంభిస్తామని సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి అన్నారు. బుధవారం నిర్మాణంలో ఉన్న సచివాలయం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సచివాలయం భవనం పనులు వేగవంతంగా చేసి త్వరలో అందుబాటులో తీసుకువచ్చి ప్రజలకు సేవలు అందిస్తామని అంతేకాకుండా పంచాయితీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు పూర్తిచేసి కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రామపంచాయితీ అభివృద్ధికి గ్రామస్థులు సహకరించాలని అదేవిధంగా పంచాయితీ పరిధిలో ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి వెంట పలువురు గ్రామస్థులు ఉన్నారు.

## నెల్లూరు జిల్లా వైకాపా యువజన విభాగం సెక్రటరీగా షేక్ మహబుబ్‌బాషా

కందుకూరు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సహకారంతో నెల్లూరు జిల్లా యువజన విభాగ కమిటీలో యువజన విభాగం జిల్లా సెక్రటరీగా షేక్ మహబూబ్ బాషా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మహబుబ్‌బాషా మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి సూచన మేరకు పదవి లభించిందని ఆయన అడుగుజాడల్లో వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ కు యువజన విభాగం తరపున పూర్తి స్థాయిలో పనిచేస్తామని తెలిపారు. తనకు పదవి లభించేందుకు కారణమైన ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డికు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## 9వ రోజు రోడ్డుపై బిక్షాటన చేసిన అంగన్వాడీలు



దర్శి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి అంగన్ వాడీలకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని, హామీ అమలు చేసే వరకు సమ్మె కొనసాగిస్తామని అంగన్ వాడీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బాదిరెడ్డి అచ్చమాంబ, అజిత, తిరుపతమ్మ అన్నారు. 9వ రోజు సమ్మెకి ముఖ్య అతిథిగా హాజరైన యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ఉద్యోగ, కార్మికులు అగ్రహంతో ఉన్నారని వైసిపి గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలక్షేపం ప్రభుత్వం చేస్తుందని, ప్రజలంతా గుణపాఠం చెప్పే రోజు దగ్గర లోనే ఉందని అన్నారు. ఈ బిక్షాటన కార్యక్రమం పొదిలిరోడ్డు, అద్దంకి రోడ్డు, కురిచేడు రోడ్డుల మీదుగా అన్నం పల్లాలు తీసుకుని జగన్ అన్న అంగన్ వాడీలను రోడ్డు పడవేశారని, మమ్మలను ఆదుకోవాలని ప్రజలను, షాపు యజమానులను అడగడం జరిగింది. గడియారం స్థంభం సెంటర్ వద్ద నగర పంచాయితీ ఉపాధ్యక్షలు గర్నిపూడి స్టీవెన్ మద్దత్తు ఇచ్చి మీ పోరాటానికి అండగా ఉంటామని, అవసం అయితే ప్రత్యక్షంగా పాల్గొంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు దరిశి, కురిచేడు, దొనకొండ, ముళ్ళమూరు, తాళ్లూరు మండలాల నాయకురాలు వెంకటరమణ, సంపూర్ణ, అదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, రత్నకుమారి, ప్రశాంతి, సిఐటియు నాయకులు సందు వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, అంజిబాబు, రంగారావు, రామ్ కోటిరెడ్డి, వి.ఆంజనేయులు, బి.హనుమంతరావు పాల్గొన్నారు.

## మీడియా కెమెరా మెన్ అసోసియేషన్ ముఖ్య కార్యదర్శిగా ప్రతాప్‌రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మీడియా కెమెరా మెన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎంపిక జరిగింది. ఒంగోలు మీడియా కెమెరామన్ అసోసియేషన్ భవన్లో నిర్వహించిన ఈ సమావేశంలో నూతన అధ్యక్షులుగా వేల్పుల నాగేశ్వరావును ఏకగ్రీవంగా ఎన్నుకోగా ముఖ్య కార్యదర్శిగా ప్రతాపరెడ్డి, కోశాధికారిగా రాజశేఖర్ గౌరవాధ్యక్షు లుగా భాషాను, ఉపాధ్యక్ష, సహాయ కార్యదర్శి ,కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు సీనియర్ కెమెరామెన్ అజయ్ బాబు ప్రకటించారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమను ఎన్నుకున్న ఎంసీఏ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మీడియా కెమెరామెన్‌లా సంక్షేమం కోసం పని చేస్తామని అలానే ఎంసీఏ భవన అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను సీనియర్ ఫొటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు సుబ్బారావు, అనిల్, ఇలియాస్, కిషోర్ తదితరులు అభినందించారు. మీడియా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు వేల్పుల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# అరాచక ప్రభుత్వాన్ని అంతమొందించే వరకు శ్రమిద్దాం

## అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన జనసేన నాయకులు వెంకట్ గరికపాటి





దర్శి మేజర్ న్యూస్: రాష్ట్రం లోని పసిబిడ్డలకు పౌష్టికహారం అందించే అంగన్వాడీ కార్యకర్తలు తమ బిడ్డలకు పౌష్టికహారం అందించ లేక పోతున్నారని దీనికి అసమర్థ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డే నని దర్శి నియోజకవర్గం జనసేన నాయకులు వెంకట్ గరికపాటి అన్నారు. సి. డి. పి. ఓ. కార్యాలయంలో తమ డిమాండ్స్ పరిష్కరించాలని తొమ్మిది రోజులనుండి అంగన్వాడీలు ధర్నా చేస్తున్నారు. ఆ శిబిరంను గరికపాటి వెంకట్ పాల్గొని మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలు చర్యలు వలన అంగన్వాడీ లు, సమగ్ర శిక్ష ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు రోడ్డన పడ్డారని అన్నారు. అరాచకాపాలనను అంత మొందించే వరకు శ్రమించాలని కోరారు. అంగన్వాడీల న్యాయం అయిన కోర్కెలు ను తీర్చకుండా ఈ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. తెలంగాణలో రెండున్నర లక్షలు ఓట్లు తేడాతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, ఈ విధంగా అయితే ఉద్యోగులు జగన్ ప్రభుత్వాని బంగాళాఖాతంలో కల్పటం ఖాయమని అన్నారు. త్వరలోనే టిడిపి, జనసేన ప్రభుత్వం ఏర్పడుతుందని, సమస్యలు తమ నేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిషకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలతో ముఖా ముఖీ నిర్వహించారు. తమకు మద్దతు తెలిపిన వెంకట్‌కు అంగన్వాడీలు కృతజ్ఞతలు తెలిపారు.

వైకాపాకు చెందిన పలువురు ఆయన సమక్షంలో జనసేనలో చేరారు. ధర్నా నిర్వహించిన్నాన్నని రోజులు భోజనం వసతి కల్పిస్తానని అంగన్వాడీలకు చెప్పారు. కార్యక్రమం నకు ముందుగా రాజంపల్లిలోని శ్రీ ప్రసనం జనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు.

# నిబంధనల పరిధిలోనే ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ జరగాలి




### జిల్లా ఎన్నికల పరిశీలకులు పోలా భాస్కర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఏ విధమైన నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూసుకోవాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు పోలా భాస్కర్ చెప్పారు. ఈ అంశంపై పరిశీలన నిమిత్తం బుధవారం జిల్లాకు వచ్చిన ఆయన ప్రకాశం భవనంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. 18-19ఏళ్ల వారిని ఓటర్లుగా నమోదు చేయడానికి తీసుకుంటున్న చర్యలు, ఓటర్ల జాబితాలో సవరణలు చేస్తున్న తీరును కలెక్టర్ వివరించగా, పోలా భాస్కర్ సంతృప్తి వ్యక్తం చేశారు. క్లెయిమున్ను బి.ఎల్.ఓ.లు పరిష్కరిస్తున్న విధానాన్ని ఈ.ఆర్.ఓ.లు నిశితంగా గమనిస్తూ ఉండాలని ఆయన స్పష్టం చేశారు. వీటి పరిష్కార ప్రక్రియలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను ఏమాత్రం ఉల్లంఘించ రాదని ఆయన పునరుద్ఘాటించారు. క్లెయిమ్స్ పరిష్కారంలో నాణ్యత ముఖ్యమని చెప్పారు. ఓటర్ల జాబితా, గుర్తింపు కార్డులలో ఫోటోలు స్పష్టంగా కనిపించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తే ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇప్పటి నుంచే దృష్టి పెట్టాలని చెప్పారు. కాగా, ఓటర్ల జాబితా సవరణ కోసం ప్రతి వారం తమతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి పారదర్శకంగా తీసుకుంటున్న చర్యలను కలెక్టర్, ఇతర అధికారులు తెలియజేశారని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ సందర్భంగా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, ఈ.ఆర్.ఓ.లు, ఏ.ఈ.ఆర్.ఓ.లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు దామరాజు క్రాంతి కుమార్ (వై.ఎస్.ఆర్.సి.పి), స్వరూప్ (టి.డి.పి.), రసూల్ (కాంగ్రెస్), గుర్రం సత్యనారాయణ (బి.జె.పి), ర ఘురామ్ (సి.పి.ఎం), ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బ్రహ్మ సూత్రాలు గల పంచలింగాలు





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్. త్రిపురాంతకం క్షేత్రంలో అడుగడుగునా దైవత్వం ఉట్టిపడుతుంది. కుమారగిరిపై పరమేశ్వరుడు త్రిపురాంతకేశ్వ రునిగా భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీక మాసం, మహాశివరాత్రి రోజున ఇక్కడికి వేలాదిమంది భక్తులు వస్తుంటారు. దసరా నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి ఆలయం కు భక్తులు తండోపతండాలుగా వస్తుంటారు. కొండ మీదకు వెళ్ళే వాహన మార్గం లో పంచలింగాలు దర్శనమిస్తాయి. శివలింగంపై బ్రహ్మసూత్రాలు ఉండడం వీటి ప్రత్యేకత. పంచలింగాలు కూడా బ్రహ్మసూత్రాలు కలిగి ఉండడం మరీ విశిష్టత. పంచలింగాల ప్రక్కనే శ్రీ త్రిపుర అన్నదాన సత్రం ఏర్పాటు చేసిన త్రిపురాంతకం ప్రముఖులు కొందరు, పంచలింగాలకు నైవేద్యం ఏర్పాటు చేశారు. భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు. పంచలింగాల ప్రాశస్త్యం ను భక్తులకు తెలియచేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకు కాను శ్రీ త్రిపురగిరి ఆధ్యాత్మిక కేంద్రం పేరుతో సేవా కార్యక్రమాలు గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. భక్తులు, బ్రహ్మ సూత్రాలు కలిగి ఉండే శివలింగానికి అభిషేకం చేయడం మహా అదృష్టంగా భావిస్తుంటారు. ( బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు ప్రవచనాలలో బ్రహ్మ సూత్రాల ప్రాధాన్యత వివరించారు). అన్న సత్యం నిర్వహణ ద్వారా భక్తులకు అన్నదానం, పంచలింగాలకు నైవేద్యం ఏర్పాటు వంటి మహెూన్నత కార్యక్రమం చేపట్టిన స్థానికులను పలువురు అభినందిస్తున్నారు. త్రిపురాంతక క్షేత్రం దర్శించుకునే భక్తులు తప్పనిసరిగా పంచలింగాలను దర్శించుకోవడం మరిచిపోవద్దు.

# బిసీ బాలుర హాస్టల్ విద్యార్థులకు కుర్చీలు, పెన్నులు అందజేత



ఒంగోలు, మేజర్‌న్యూస్: విజయవాడ వాసి వేప కొమ్మ కృష్ణ కుటుంబ సభ్యుల సహకారంతో శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఒంగోలు లాయర్ పేటలో ఉన్న బిసి బాలుర హాస్టల్ విద్యార్థులకు కుర్చీలు, పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పోతులూరి శివ బ్రహ్మ చార్యులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ఉన్నతంగా చదువుకుని మంచి విలువలతో విద్యావంతులుగా తయారు కావాలని కోరారు. అదేవిధంగా భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నేటి బాలలే రేపటి పౌరులు, మీలో ఎంతో మంది ఉపాధ్యాయులు గానో డాక్టర్స్ శాస్త్రవేత్తలుగా తయారు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఒంగోలు నగర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు మోటే భాస్కర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అజీజ్, కోశాధికారి పెరమన కమలాకర్, దేవరకొండ నరసింహ, వంకేశ్వరమ్, గోవింద్, నాగేశ్వరరావు, నాగాంజనేయులు, భువన్ కుమార్, రాము, వార్డెన్ రత్తయ్య, వివిధ కులసంగ నాయకులు పాల్గొన్నారు సహకరించిన వారికి శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

# గుడ్ న్యూస్ అంధుల పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని కర్నూల్ రోడ్‌లో ఉన్నటువంటి రావి ఆంజనేయులు వీధిలో ఉన్నటువంటి గుడ్ న్యూస్ అందుల పాఠశాలలో కొండేపి దాసిరెడ్డిపాలెం పరిశుద్ధాత్మ ప్రార్థన మందిరం యువతి యువకులు అందుల పాఠశాలలో సెమి క్రిస్టమస్ నిర్వహించారు. ముందుగా అంధులైన పిల్లలు కొన్ని భక్తి గేయాలను ఆలపించారు అంధులైన పిల్లలందరికీ నూతన వస్త్రాలు బహుకరించారు. మంచి విందు భోజనం కూడా ఏర్పాటు చేశారు ఏసుక్రీస్తు లోకానికి రక్షకుడు ఆయన చూపిన ప్రేమ త్యాగం నిరంతరం మనం కూడా ఇతరులకు చేయాలని వచ్చిన వక్కలు అందరు కూడా చెప్పియున్నారు. ఈ కార్యక్రమానికి పాస్టర్ సాల్మన్ అధ్యక్ష వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ స్వర్ణ మోహన్ రావు పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ అధ్యక్షులు శివబ్రహ్మ చార్యులు పాల్గొన్నారు. తదితరులు యూత్ సభ్యులందరు పాల్గొని, అంధులైన బిడ్డలను తమ ఆటపాటలకు అలరించారు.

# సబ్‌కలెక్టర్ శోభికకు వీడ్కోలు పలికిన కమీషనర్ మనోహర్

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక బదిలీ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ ఎస్ మనోహర్ ఆమెకు కలిసి వీడ్కోలు తెలిపారు. మున్సిపల్ ప్రత్యేక అధికారిగా ఆమె పురపాలక సంఘానికి అందించిన సేవలకు కమీషనర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.




జన్మదిన శుభాకాంక్షలు
Sri YS JAGAN MOHAN REDDY Garu
Chief Minister Of Andhra Pradesh
నవరత్నాలు పథకాలతో సంక్షేమఫలాలను
ప్రజలకు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు
గా॥ శ్రీ వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి గారికి
ఇవే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
KSG
KRISHNA SAI GRANITES
S.Venkateswara Rao
S.Suryaprakasa Rao
S.Hanumantha Rao